



## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


నల్లగొండ


# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 19, జనవరి 2025 | 16 పేజీలు


# ఉత్తీర్ణత శాతం పెంపుపై.. ఫోకస్



- ఇక పకడ్బందీగా పరీక్షలు
- ప్రణాళిక అమలుకు చర్యలు
- 90శాతం హాజరు ఉండాలి
- ప్రత్యేక తరగతులు కొనసాగించాలి
- లెక్చరర్లకు సెలవులు ఇచ్చేది లేదు
- ఇక ఇంటర్ బోర్డు నుండే పరీక్షల నిర్వహణ పరిశీలన
- కళాశాలలను తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంతోపాటు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆయా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులను ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలో గత రెండు రోజులుగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్త ంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీలు ప్రారంభమయ్యాయి. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులతో పాటు ఇంటర్ బోర్డు అధికారులు సైతం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ఈ రెండు మాసాలు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధాన ఆచా ర్యులు లెక్చరర్స్ పై ఉంటుందని అధికారులు ఆదేశించారు. వార్షిక పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు లెక్చరర్స్ కు సెలవులు కూడా ఇవ్వవద్దని బోర్డు అధికారులు ఆదేశించారు. ప్రత్యేక తరగతులను కొనసాగించాలని సూచించారు.

కళాశాలల ప్రారంభ సమయానికి ముందు గంటసేపు కళాశాలల సమయం ముగిసిన అనంతరం మరో గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. 90 శాతం విద్యార్థుల హాజరు శాతము ఉండేలా ప్రధాన ఆచార్యులు చూడకపోతే వారే


2 లో..


# స్మశానం ఏడ్చింది..!



భువనగిరి, ప్రభాతవార్త :

ఎంతోమంది విగతజీవులను తనలో కలుపుకున్న స్మశాన వాటిక బోరున ఏడ్చింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దహన సంస్కరణలు చూసి గుండెలు పగిలేలా కన్నీరు పెట్టింది. మరణధూత లిఖించిన అర్ధాష్టువులతో అసువులు బాసిన అమాయకుల విధి రాతలు మార్చలేక స్మశానం కుమిలిపోయింది. కొన్నేండ్లుగా తలలో నాలుకగా మెదిలి తనువు ఒక్కటిగా తెగిన కుటుంబం తిరిగి రాని లోకాలకు వెళ్ళిన దృశ్యాలను చూసి ఊరంతా శోకసంద్రంలో మునిగింది. మునిమనవలకు ముత్తాత పెట్టిన తలకొరివిల నడుమ పెట్టిన కన్నీళ్ళను ఎవరు ఆపుకోలేకపోయారు. పున్నమ నరకం నుంచి కొడికే కాదు ... కూతురు తప్పించింది అనేలా కూతురు తల్లికి తలకొరివి పెట్టిన హృదయ విషాధకరమైన సంఘటనతో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం కొండగడప గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.




2 లో..


- -కన్నీరు పెట్టిన కొండగడప
- -శోకసంద్రంలో ఆ కుటుంబం
- -ఒకే గడియకు నలుగురి అంత్యక్రియలు

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

- ఢీ కొట్టుకున్న రెండు ప్రైవేటు ట్రావెల్స్
- ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

హైద్రాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై శుక్రవారం అర్ధరాత్రి సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజి మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి క్షతగాత్రులను





2 లో..

# ఉత్తీర్ణత శాతం పెంపుపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. సదరు ప్రణాళిక ప్రకారం మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి చర్చించాలని బోర్డు అధికారులు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరు అయ్యేలా తల్లిదండ్రులతో మాట్లాడాల్సిన బాధ్యత ప్రధాన ఆచార్యులపై ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 33 ప్రభుత్వ జూనియర్ కళాశాల లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 8 జూనియర్ కళాశాల లు, నల్లగొండ జిల్లాలో 13 కళాశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 కళాశాలలు మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 33 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు ప్రైవేటు జూనియర్ కళాశా లలు కూడా ఉన్నాయి. సంక్రాంతి సెలవల అనంతరం కళాశాలలు ప్రారంభమయ్యాయి. సిలబస్సు వెంటనే పూర్తి చేసి రివిజన్ చేయాలని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టులలో వారు ప్రతిభను చాటేలా చూడాలన్నారు. మానసిక ఒత్తిడికి గురి అయ్యే విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి. అవసరమైతే సైకాలజిస్టులతో కౌన్సిలింగ్ ఇప్పించాలి. కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రయోగశాలల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కళాశాలలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు రిపోర్టు బోర్డు అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. గత మూడు విద్యా సంవత్సరాలుగా ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలిస్తే 45 శాతానికి మించడం లేదు. ఈ క్రమంలో ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణతశాతాన్ని పెంచేందుకు బోర్డు అధికారులు చర్యలు చేపట్టారు. గత రెండు మాసాల హాజరు శాతాన్ని పరిశీలిస్తే 50 శాతం మేరకు మాత్రమే విద్యార్థులు తరగతులకు హాజరవుతున్న నేపథ్యంలో రానున్న రెండు మాసాలు 90 విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశించడంతో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ దృష్టి సారించారు. ఇంటర్మీడియట్ లో సైన్స్ సబ్జెక్టులతో పాటు ఇంగ్లీష్ సబ్జెక్టు కూడా ప్రయోగ పరీక్షలు గత విద్యా సంవత్సరం నుండి నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఉంటుంది. ఈ క్రమంలో ప్రయోగ పరీక్ష నిర్వహణకు లెక్చరర్స్ ఇప్పటినుంచే విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణలో భాగంగా హైదరాబాదులోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అక్కడి నుండే అన్ని జిల్లాల వారీగా ప్రయోగ పరీక్షలు జరిగే తీరును పర్యవేక్షిస్తారు. కళాశాలలోని సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను అనుసంధానం చేస్తారు. ఇంటర్ బోర్డు నుండే పరీక్షల నిర్వహణ తీరుతెన్నులనుపరిశీలిస్తారు. ల్యాబ్లో ఒక కెమెరా ల్యాబ్ ముందు మరో కెమెరా ఏర్పాటు చేస్తారు. సీసీ కెమెరాలను కమాండెంట్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేసి పరీక్షల పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు. ప్రయోగశాలలో సీసీ కెమెరాలు ఇంటర్ బోర్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు అనుసంధానం నిమిత్తం అధికారులు టెండర్లను కూడా ఆహ్వానించారు. ప్రాక్టికల్ పరీక్షలు అవగానే సదరు కెమెరాలను తిరిగి తీయని పరీక్షలు జరిగే కేంద్రాలలోని ఆవరణలో ప్రశ్నాపత్రాలు తెరిచే గదుల్లో ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేటు కాలేజీల్లో యాజమాన్యాలు సొంతంగా ఏర్పాటు చేసుకునే సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేస్తారు. ప్రైవేటు కాలేజీల్లో కూడా పకడ్బందీగా ప్రాక్టికల్ థియరీ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు దృష్టి సారించారు. ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 22వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. థియరీ పరీక్షలు మార్చి 5 నుండి ప్రారంభం కానున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యా సంవత్సరం ఇంటర్ పరీక్షలు సీసీ కెమెరాలు నడుమ ఒకవైపు థియరీ మరోవైపు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. 90 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయనున్నారు.

# స్మశానం ఏడ్చింది ..!

(మొదటి పేజీ తరువాయి..)

రోడ్డు ప్రమాదంలో మృతిచెంది శవపంచనామ అనంతరం గ్రామానికి చేరుకున్న పార్థివదేహాలకు కొండగడప కన్నీటి నివాళులు అర్పించింది. గడపగడప దాటుకుంటూ వైకుంఠధామం వరకు సాగిన అంతిమయాత్రలో గ్రామస్తులంతా బరువెక్కిన హృదయంతో తోడై నడిచారు. మృతులు తమతో నడుచుకున్న, మెదిలిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు, బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. సాధారణంగా గ్రామంలో ఎవరైనా చనిపోతే విషాధకరమైన పరిస్థితులో చనిపోతే కుటుంబసభ్యులను బంధువులు, గ్రామస్తులు ఓదార్చడం సహజంగా మనం చూస్తూంటాం. కానీ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు కాటేసిన కాలనాగుల్లా రోడ్డు ప్రమాదం మింగడంతో ఏడుస్తున్న ఊరును ఓదార్చే వారే లేకపోయారు. ఇటువంటి విషాధకరమైన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో గత దశాబ్ధకాలంగా ఎక్కడ చూసిన దాఖలాలు కనిపించలేదు.

షిరిడి సాయిబాబా పుణ్యక్షేత్రానికి బయలుదేరిన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యామ్‌శెట్టి కృష్ణమూర్తి కుటుంబం ఈ నెల 16న బయలుదేరింది. షిరిడి ఔరంగబాద్ రూట్‌లో గంగాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో క్రిష్ణమూర్తి భార్య ప్రేమలత, పెద్దకూతురు తొలుకునూరి ప్రసన్నలక్ష్మి, మనుమరాజు (కూతురిబిడ్డ) తొలుకునూరి అక్షిత, మనువడు (కుమారుని కొడుకు) అక్కడిక్కడే మృతిచెందారు. క్రిష్ణమూర్తి ఆయన కుమారుడు వెంకన్న, అల్లుడు తొలుకునూరి శ్రీనివాస్, ఇతర కుటుంబసభ్యులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. ఇదిలా ఉండగా … గత రెండు రోజులుగా క్రిష్ణమూర్తి కుటుంబసభ్యులు చనిపోయారన్న విషాధకరమైన వార్త తెలుసుకున్న కొండమడప గ్రామస్తులందరూ మృతదేహాల కోసం నిరీక్షణలు చేస్తూ తమ కుటుంబంలోనే కుటుంబసభ్యులను కోల్పోయారన్న మనోవేధన, రోధనలతో విలపిస్తూ కుటుంబసభ్యుడి ఇంటి వద్ద ఎదురుచూడక తప్పలేదు. మరణమా నీకు ఇది తగునా …

సాయిబాబా దర్శనానికి వెళ్తూ అనంతలోకాలకు ఒకే కుటుంబం నుంచి నలుగురు రోడ్డు ప్రమాదంలో కోల్పోవడంతో బాధిత కుటుంబం శోకసంద్రంలో మునిగింది. ఒకే సారి నలుగురు మృతదేహాలను స్మశాన వాటికల్లో ఒకే గడియలో వేరువేరుగా పేర్చిన నాలుగు చితిలపై నాలుగు మృతదేహాలను పెట్టి బంధుగణం, గ్రామస్తుల కన్నీళ్ళ పర్యంతం కుటుంబసభ్యులు తలకొరివి పెట్టి నిప్పంటించడంతో ఎగిసిపడిన అంతిమ జ్వాలాలను చూసిన వారంతా భోరున విలపిస్తూ గుండెలను బాధుకున్న సంఘటనలు చూసి ప్రతి ఒక్కరూ చలించిపోయారు.

కాటేసిన మృతువు, కన్నీరు పెట్టించిన దహన సంస్కరణలు మరే కుటుంబంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవద్దంటూ గుండెలు బాధుకుంటూ బరువెక్కిన బాధలతో కడసారిగా మృతదేహాలను చూసి కన్నీళ్ళ పర్వంతంతో గ్రామాలకు తిరుగు ప్రయాణం అయ్యారు.


# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

**- ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి**

**జరిపిన టిడిపి శ్రేణులు**

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా దివంగత ఎన్‌టిఆర్ మన్ననలు పొందారని టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటి సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడ రోడ్డులో గల పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఆయన 29వ వర్ధంతిని



టిడిపి నాయకులుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం తెలుగు భాష అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. సినీ నటుడిగా ఎంతో మంది అభిమానులు ప్రేమించి పూజించే గొప్ప నాయకుడు ఎన్‌టిఆర్ అనా న్నరు. ఉమ్మడిరా ష్ట్ర ముఖ్యమంత్రిగా, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు పక్కా ఇండ్ల నిర్మాణం, బిసిలకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి ఎనో న్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకుడు గుండెబోయిన వెంకన్న టిడిపి పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ టిడిపి పార్టీ అడహాక్‌కమిటి సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, పొనుగోటి జంగయ్య, తమ్మిశెట్టి రాములు, శీతల రోషపతి, ఆళ్ల భాగ య్యమ్మ, కస్తాల కనకరత్నం, బాణోతు నాగేశ్వరరావు, చల్లా వంశీ, తురక గోపి, గుండు వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నుండి హైద్రాబాద్ వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సు స్పీడ్ బ్రేకర్స్ ఉండటంతో బ్రేక్ వేసి నెమ్మదించి వెళ్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన జింగ్ ట్రావెల్స్ ప్లస్ బస్సు బలంగా ఢీ కొట్టి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది దీంతో జింగ్ ట్రావెల్స్ బస్సు ముందు అద్దం పగిలి అక్కడే ఉన్న బస్సు క్లినర్ సాయి ప్రమాద ధాటికి బయటికి ఎగిరి బస్సు ముందుకు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ముందు వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న పాషా అనే ప్రయాణీకుడు ప్రమాద కుదుపుకి గుండెపోటుతో మృతి చెందారు. మొత్తంగా ఐదుగురు ప్రయాణీకులు గాయపడగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు కి తరలించారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట పట్టణ సీఐ వీర రాఘవులు, ఎస్సై ప్రవీణ్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతులను, క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా అడ్డంగా ఉన్న బస్సును తొలగించి యధావిధిగా వాహనాలు ప్రయాణించేలా చర్యలు చేపట్టారు . యోలో బస్సు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

76వ గణతంత్ర వేడుకలను ఘనంగా. నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటుచేయాలని, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మున్సిపల్ శాఖ త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రేడ్డి , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భీంసింగ్

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త



సంస్థాన్ నారాయణ పురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రటరీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి భీంసింగ్ శనివారం ఆకస్మికంగా సందరి శ్చంచారు. విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించాలన్నారు. ప్రిన్సిపల్ మాతేశ్వరీ, లైబ్రరీయన్ మంగ్యా నాయక్, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉప్పల ముత్యాలు, మాధవి, రమేష్, లింగయ్య, భాస్కర్, లక్ష్మీనర్సింహా, కౌసర్, శేఖర్, నర్సింహారావు, శ్రవణ్, శారద, మహేశ్వరీ, సిబ్బంది తదితరులున్నారు.

# బియ్యం టెస్టు మిల్లింగ్

**తెలంగాణ నుంచి ఫిల్ పిన్స్ దేశానికి బియ్యం ఎగుమతి**

**నాణ్యత పరిశీలించిన ఆ దేశ అధికారులు**

**తెలంగాణ నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతి గర్వకారణం : రాష్ట్ర మిల్లర్ అధ్యక్షులు గంప నాగేందర్**

**హాలియా ప్రభాతవార్త, జనవరి 18 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇక్కడ పండించిన 1010,1064 రకం వడ్లను బియ్యంగా మార్చి లక్ష టన్నుల బియ్యాన్ని ఫిల్ పిన్స్ దేశానికి ఎగుమతి చేయడానికి ఆ దేశ ప్రభుత్వం చే తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఒప్పందంలో భాగంగా ఇక్కడి నుంచి ధాన్యం ఎగుమతి చేయడానికి ఆ దేశ క్వాలిటీ అధికారులు తెలంగాణలో పెద్ద పరిశ్రమమైన వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ కు విచ్చేసి ఇక్కడ రకం బియ్యానికి వారు స్వయంగా టెస్ట్ మిల్లింగ్ నిర్వహించారు. ఎగుమతికి బియ్యం ఉండాల్సిన పారామీటర్స్ ను చెక్ చేసుకుని స్వయంగా వారు ఆ బియ్యాన్ని వండి రుచిని, వాసనను పరిశీలించారు. ఎగుమతికి కావాల్సిన క్వాలిటీ ఉన్నదని వారు తృప్తి చెందారు. ఇదేవిధంగా ఎగుమతి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులకు సూచించారు. అయితే మిల్లర్లు సీఎంఆర్ కింద అప్పగించే బియ్యంలో 25 రా రైస్ బియ్యంలో నూకలు కలపాల్సి ఉండగా ఫిల్ పిన్స్ దేశానికి ఎగుమతి చేసే బియ్యంలో 5 శాతం మాత్రమే నూకలతో ఎగుమతి చేసే ఒప్పందం ఉంది. అయితే మిల్లర్లు నూకల నష్టపరిహారం కోరుతున్నారు, దీనిపై ఇంకా తుది నిర్ణయం జరగలేదు. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంప నాగేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతి చేయడం గర్వకారణం అని భారత దేశంలో కూడా తెలంగాణ నుంచి అది కావడం సంతోషకరమన్నారు లక్ష టన్నులు ప్రభుత్వం ఫిల్ పిన్స్ దేశానికి ఎగుమతి చేయడానికి ఒప్పందం చేసుకుంది. అందులో భాగంగా మొదటి దశలో 40 వేల టన్నుల బియ్యాన్ని, అటు తర్వాత 60 వేల టన్నుల బియ్యాన్ని కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతి చేయనున్నట్లు తెలిపారు. ఒకవైపు రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర రావడానికి మిల్లింగ్ పరిశ్రమను కాపాడడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, కమిషనర్ చౌహాన్ చూపించిన చొరవ హర్షనీయమన్నారు. అనంతరం ఫిల్ పిన్స్, రాష్ట్ర పౌరసరఫరాల అధికారులను వజ్రతేజ యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించారు. టెస్ట్ మిల్లింగ్ లో జీఎం మార్కెటింగ్ భాస్కరరావు, బిజిఎం ప్రొక్యూర్మెంట్ రాఘవేంద్ర, యూనిస్ సైదులు, మల్లారెడ్డి, విజయ భూషణ్, నల్గొండ డిఎం హరీష్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వద్దే మోహన్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నవీన్, నల్గొండ జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు, వజ్రతేజ ఎండి చిట్టిపోలు యాదగిరి, హాలియా సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ, డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కుకడపు రమేష్, యశ్వంత్, రంజిత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమం

***హాలియా, ప్రభాతవార్త, జనవరి 18 :***


నాగార్జునసాగర్ నియోజకవర్గం లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు కార్యక్రమం లో భాగంగా (భోజనాలు) పంపిస్తు పేద వాడికి అండగా నిలుస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ సేవా ప్రధాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నివసించే చిత్రం నాగేష్ నిడమనూరు మండలం తుమ్మడం గ్రామం, చందనబోయిన సైదులు త్రిపురారం మండలం పెద్ద దేవులపల్లి గ్రామం, జెర్రిపోతుల మరియమ్మ నిడమనూరు మండలం శాఖాపురం గ్రామం, పగిడిమర్రి ఇస్తార్ తిరుమలగిరి సాగర్ మండలం అల్వాల్ గ్రామం, బద్దెపాక జానయ్య అనుముల మండలం తిమ్మాపురం గ్రామం, బాబు మియా అనుముల మండలం మారేపల్లి గ్రామం, జటావత్ శ్రీను నాయక్ తిరుమలగిరి సాగర్ మండలం జానారెడ్డి కాలనీ,రాగం చిన్న మల్లయ్య, అనుముల మండలం వెంకటాద్రిపాలెం వివిధ గ్రామాల పేదవాళ్ళు స్వర్గస్తులు అయ్యారని బుసిరెడ్డి ఫౌండేషన్ కి తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో (ఆత్మబంధు)కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించారు, ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని బుసిరెడ్డి పాండు రంగారెడ్డి పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ (9581742356) కు



సంప్రదించవలసినదిగా కోరారు. ఈ ప్రపంచంలో రెండు దానాలు అత్యంత ప్రాచుర్యం పొందాయి. ఒకటి అన్నదానం మరియు మరొకటి రక్తదానం. ఈ రెండింటికి అవినాభావ సంబంధం ఉంది. ఏది లేకపోయినా మనిషి మనుగడ సాధించలేదు. అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ (ఆత్మబంధు) కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

***హాలియా, ప్రభాతవార్త, జనవరి 18:***



ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం హాలియాలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విహెచ్ పిఎస్ హాలియా మండలం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో ఐదు శాతం రిజర్వేషన్ వికలాంగులకు ఇవ్వాలని, వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు, వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ప్రతి సంవత్సరం భర్తీ చేయాలని, కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్య రెడ్డి, జిల్లా నాయకులు నాశనబోయిన వెంకటేశ్వర్లు, జంగాల బ్రహ్మం, హాలియా మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ నియమించారు. మండల అధ్యక్షులు పిల్లి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కొండల్, ప్రధాన కార్యదర్శి కొప్పుల రాజు, కార్యదర్శి తక్కెల్లపల్లి మల్లయ్య, సాగర్ నియోజకవర్గం ఇన్చార్జీలు పిల్లి సైదులు, ఆదెపు శీను, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మిలను నియమించి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రామేశ్వరి, రమవతి వాలి, కూరాకుల కొండల్, తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎస్.కె సిద్ధవాలి, ప్రధాన కార్యదర్శి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ బీసీ గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 18** నాగార్జునసాగర్ శనివారం నాగార్జునసాగర్ బిసి గురుకులాన్ని యుటిఎఫ్ నాయకులు ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సి రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను, అధ్యాపకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా తాను ఉపాధ్యాయుల, అధ్యాపకుల కొరకు చేస్తున్న కృషిని వివరించారు. అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపినారు. వాటి పరిష్కారానికి ముఖ్య మంత్రి కృషి చేస్తామని తెలిపిన నారు. ఈసారి కూడా యూటీఎఫ్ తరపున మరల పోటీ చేస్తున్నా నని మీ అందరి అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో యుటి



ఎఫ్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, రాజు, సైదులు, కృష్ణ ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలు పట్టివేత

***చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 18 :***



ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలు పట్టుబడినట్లు శనివారం ఎస్సై అంతిరెడ్డి తెలిపారు... ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... ఎన్ టీ ఆర్ జిల్లా, జగ్గయ్యపేట ప్రాంతము నుండి అక్రమంగా ఇసుకను లారీల ద్వారా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు , ఆదివారం తెల్లవారుజామున దొండపాడు గ్రామ శివారులో సిబ్బందితో వెళ్లి మాటు వేయగా ఇసుకను రవాణా చేస్తు

# వానరుడికి అంత్యక్రియలు నిర్వహించిన యువకులు

***గరిడేపల్లి, జనవరి 18, ప్రభాతవార్త :***



మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు స్టేషన్ సమీపంలో లారీ ఢీకొని కోతి మృతి చెందింది. మృతి చెందిన వానరుడిని చూసిన కొంతమంది యువకులు మేళ తాళాలతో ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు. వానరుడు చనిపోవడం చూసిన కొంతమంది గరిడేపల్లి లోని గుండాల మిట్ట ప్రాంతానికి చెందిన కొంతమంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. కార్యక్రమంలో కొలిపాక మహేష్, సొంటి గోపి, షేక్ సాదిక్, రెబ్బ శివ, రావుల గోపి, అనంతు గోపి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

***తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త.***



రోడ్డు ప్రమాదంలో శుక్రవారం రాత్రి గాయపడిన వ్యక్తి మృతి చెందాడని ఎస్.ఐ సురేష్ తెలిపారు. తిరుమలగిరి మండలకేంద్రంలో అంబేద్కర్ కాలానికి చెందిన బోడ నర్సయ్య (47 ) హమాలి తన మోటార్ సైకిల్ పై వెలిశాల ఎక్స్ రోడ్డు దగ్గర గల రైస్ మిల్లు వద్ద నుండి పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా జిబి తండా సమీపంలో తొర్రూర్ వైపు వెళుతున్న కారు అతివేగంగా నడుపుతూ బోడ నరసయ్య బైక్ ను ఎదురుగా ఢీ కొండంతో నరసయ్యకు తల, కాళ్లకు చేతులకు గాయాలు కావడంతో వెంటనే సూర్యాపేట ఆసుపత్రి తరలించారని,పరిస్థితి విషమంగా ఉండగా హైద్రాబాద్ లోని కామినేని ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్ళారని చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, అతని భార్య బోడ కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్. ఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ మృతి

***మునగాల జనవరి 18 ప్రభాతవార్త***



రోడ్డు ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడ్వాయి గ్రామానికి చెందిన గట్టు ఉపేందర్ 46 విధులు నిర్వహించుకుని మునగాలలో ఇంటికి వస్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి పై కారును ఓవర్ టెక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ పై పడి బలమైన గాయాలపాలయ్యారు. చికిత్స నిమిత్తం 108 సాయంతో ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భార్య సృజన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మట్టంపల్లి తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించుకొని వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ,కుమార్తె ఉన్నారు.

# తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

**కోదాడ, జనవరి 18, (ప్రభాతవార్త):**

ప్రపంచంలో తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు గుళ్లపల్లి సురేష్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు,శ్రేణులతో కలిసి పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చిన సమ సమాజ వాది, మహిళలకు సమాన హక్కులు కల్పించిన అభ్యుదయవాది అనీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని రవీంద్ర, చావా హరినాథ్,షేక్ బాబా షర్ఫుద్దీన్, నెల్లూరి వెంకటేశ్వరరావు, లింగా జగన్మోహన్ రావు, రేవంత్ రెడ్డి, సురేష్, రాధాకృష్ణ, దండా నాగేశ్వరరావు, మాదాల రాంబాబు, వేణుగోపాల్, నర్రా రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో.....** తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఒరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సి పాలిటీ



వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని బాబు, డాక్టర్ సుబ్బారావు, జనపనేని కృష్ణ, వేమూరి సుధాకర్, కొల్లు వెంకటేశ్వరరావు, గౌని శ్రీనివాస్, గద్దె మురళి, చింతల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మునగాల జనవరి 18 (ప్రభాతవార్త**

ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో 29వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమ కారులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా హాజరైన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు మాట్లాడుతూ తరాలు గడిచిన తరగని అభిమానాన్ని చూర గొన్న మహనీయుడు మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని సినీరంగం తో పాటు రాజ కీయాలలో తనదైన ముద్ర వేసుకొని ఎందరో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించిన గొప్ప నాయకుడని అన్నారు. వ్యక్తి మరణించి 29 సంవత్సరాలు గడుస్తున్న ప్రజలు ఆయన వర్ధంతిని జయంతిని మరువకుండా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారంటే. ఆ మహానుభావుడు తెలుగు జాతి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింప చేయడమేనని ఆయనను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తొలుత గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకుఅన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి ఒరుగంటి ప్రభాకర్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు కనగాల నరసింహారావు నల్లూరి రవి కిన్నెర వెంకటేష్. అల్లి చిన్నరామయ్య బారి లక్ష్మయ్య. అల్లి కనకారావు జంగిలి గోపి షేక్ సైదా. రామయ్య గారు చెరువుపల్లి లింగయ్య నాగేశ్వరరావు పుల్లయ్య లక్ష్మయ్య ఆదినారాయణ. సైదులు వీరస్వామి. తదితరులు పాల్గొన్నారు

## వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**అనంతగిరి జనవరి 18 (ప్రభాత వార్త):**

వార్త పత్రిక నూతన సంవత్సర 2025 వార్షిక క్యాలెండర్ ను అనంతగిరి రిపోర్టర్ మురళీ ఆధ్వర్యంలో తహశీల్దార్ హిమబిందు,ఎస్సై నవీన్ కుమార్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,నంది అవార్డు గ్రహీత ముత్తినేని కోటేశ్వరరావు,బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్,బొజ్జ గూడెం తండా గ్రామశాఖ అధ్యక్షుడు దరావత్ సైదులు వేరు వేరు ప్రాంతాల్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సాంకేతికతను ఉపయోగించుకొని ఎప్పటికప్పుడు వార్తలు పాఠకులకు అందిస్తూ వారి మదిలో వార్త పత్రిక మరగొన్నదని అన్నారు. విశ్లేషణమైన కథనాలు,మానవీయ కోణంలో రాసే వార్తలతో ప్రజల మన్ననలు పొందుతుందని,వార్త దినపత్రిక ప్రచురించే వార్తలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కథనాలు అందిస్తూ వార్త దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటుందని ప్రశంసించారు. సమస్యలపై, రాజకీయ అంశాలపై ప్రత్యేక వార్తా కథనాలను అందిస్తూ ఎప్పటికప్పుడు



కొత్తదనాన్ని పంచుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తుందని అన్నారు.సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాలకు,సంక్షేమ పథకాల అమలుకు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త పత్రిక పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఏ సీఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, ఖానాపురం మాజీ ఎంపీటీసీ భానోతు ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**నడిగూడెం, జనవరి 18, (ప్రభాతవార్త**

నడిగూడెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన సేవలు ఎనలేనిది పేదల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశా రన్నారు. ఆయన ఆశయాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరంగుల వీరన్న, దుర్గారావు, పల్లపు నాగేశ్వరరావు, గుడిపల్లి సీతయ్య, చిలికేశ్వరపు లింగరాజు, బూరుగడ్డ తామస్, కొల్లు గణేష్, నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి

**నడిగూడెం, జనవరి 18, (ప్రభాతవార్త**

పార్టీలో పనిచేస్తున్న వారికి పదవులను కేటాయించడంలో ప్రాధాన్యత కల్పించాలని మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకు రాలు వట్టికూటి నాగమణి, పాపయ్య అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తమ సేవలను గుర్తించకుండా మండల పార్టీ అధ్యక్ష పదవి ఇతరు లకు ఇవ్వడం సరైంది కాదన్నారు. సిరిపురం, వల్లపురం తదితర గ్రామాల నుండి ఎంతోమందిని బీజేపీ పార్టీలో చేర్పించినట్లు తెలిపారు. పార్టీ బలో పేతానికి కృషి చేశామన్నారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మహిళా కోటాలో నామినేషన్ వేయించి మండల బిజెపి అధ్యక్ష పదవిని వేరే వారికి ఇవ్వడం ఎంత మేరకు సమంజసమని నాగమణి పాపయ్య అన్నారు. ఈ మేరకు స్థానిక శివాలయంలో శనివారము పాపయ్య నిరాహార దీక్ష చేపట్టారు. పార్టీని నమ్ముకున్న తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**నడిగూడెం, జనవరి 18, (ప్రభాతవార్త**

దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. దశాబ్ద కాలంగా రేషన్ కార్డుల కోసం నిరుపేదలు ఎదురుచూస్తున్నారు అన్నారు. ప్రభుత్వ పథకాలు వర్తించా లంటే రేషన్ కార్డు తప్పనిసరి అయినందున అర్హులందరికీ అందించా లన్నారు. అర్హత ఉండి కూడా గ్రామాల్లో కొంతమంది రేషన్ కార్డులు పొందలేకపోతున్నారని దీంతో ప్రభుత్వ పథకాలు అందగా నష్టపోతున్నా రన్నారు. రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఈనెల 26 నుండి రేషన్ కార్డులు అందజేయ నున్నందున అర్హులందరికీ ఇవ్వాలని కోరారు.

## కొనసాగుతున్న సర్వే

**నడిగూడెం, జనవరి 18, (ప్రభాతవార్త**

రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించి పథకాల అమల్లో భాగంగా మండలంలో అధికారుల సర్వే కొనసాగుతుంది. రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో సర్వే చేస్తున్నారు. తాసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారులు సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సర్వే పారదర్శకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నారు. సాగులో లేని భూములను పక్కనపెట్టి అర్హులను మాత్రమే రైతు భరోసా కు ఎంపిక చేస్తున్నారు. ఇందిరమ్మ గృహాల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వ నియమ నిబంధనలను పరిగణలోకి తీసుకొని అమలు చేస్తున్నారు. నడిగూడెం, సిరిపురం, రామాపురం, తెల్లబెల్లి,శ్రీరంగాపురం,రత్నవరం తదితరగ్రామాలలో సర్వే కొనసాగుతుంది.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**కోదాడ, జనవరి 18, ప్రభాతవార్త:** శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత




పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలలో నిర్వహించబడిన నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు 216 గాను 195 మంది పరీక్షకు హాజరు కాగా 21 మంది విద్యార్థులు హాజరు కాలేదు. అదేవిధంగా బాలుర ఉన్నత పాఠశాల నందు 170 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు హాజరు కాగా 23 మంది హాజరు కాలేదు. మొత్తం రెండు కేంద్రాలలో 386 మంది విద్యార్థులకు గాను 342 మంది హాజరు కాగా 44 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాజరు కాలేదని అధికారులు తెలిపారు.



# రేషన్ కార్డుల జాబితాలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువ

*బీబీనగర్ జనవరి 18, ప్రభాతవార్త:*



రేషన్ కార్డుల జాబితాలో అరుగులకంటే అనర్హులే ఎక్కువగా ఉన్నారని యువజన సంఘాల జిల్లా నాయకులు గాండ్ల రవి అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన గతంలో ప్రజాపాలన దరఖాస్తుల నుండి కుటుంబ సమగ్ర సర్వే నుండి దకాస్తులు స్వీకరించిన ప్రభుత్వం, గ్రామస్థాయిలో కాని మండల స్థాయిలో కాని ఎలాంటి పరిశీలన జరపకుండానే దరఖాస్తుదారుల నుండి ఇష్టారీతినా లబ్ధిదారుల ఎంపిక జరపడం శోచనీయం అన్నారు. ఏండ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికీ మరోసారి నిరాశనే మిగిలిందని అన్నారు. ఈ కొత్త జాబితాలో భూస్వాములు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు లతో పాటు అర్హుల కంటే అనర్హులే పేర్లే ఎక్కువ వచ్చాయన్నారు. అర్హుల జాబితా పై అధికారులను వివరణ అడగగా, ఎంపిక ప్రక్రియ తమకు సంబంధం లేకుండానే పై నుండి వచ్చింది అని వచ్చిందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామల్లో గ్రామసభల కంటే ముందుగానే లబ్ధిదారుల నుండి దరఖాస్తులను నేరుగా స్వీకరించి, అనర్హులను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం) జనవరి 18 ప్రభాతవార్త:*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి రేగు బాల నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొబ్బల పద్మా రెడ్డి,సామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతినీ పురస్కరించుకొని శనివారం ఎన్టీఆర్,కామ్రేడ్ ధర్మాభిక్షం విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆహార భద్రత కల్పించడం కోసం 2 రూపాయల కిలో బియ్యం పథకం తీసుకొచ్చి సంక్షేమ పథకానికి నాంది పలికినటువంటి వ్యక్తి ఎన్టీ రామారావు అని,మాండలిక వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన మహోన్నత నాయకులు,తెలంగాణలో పటేల్ పట్వారి



వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ రైతాంగాన్ని విముక్తి పరిచినటువంటి మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పార్టీ కార్యదర్శి ఆడ్ హక్ కమిటీ సభ్యులు గుండా భాస్కర్,యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహా గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, నాయకులు బండ కింద కృష్ణ గౌడ్,రాజా సింగ్,నుంచు పెద్ద పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

*రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సుభాష్ సెంటర్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు.... రామన్నపేట మండల తెలుగు యువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, రామన్నపేట మండలం ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, రామన్నపేట పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు, చేనేత నాయకులు గోశిక చక్రపాణి, రామన్నపేట బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బలరాములు, నాయకులు కురుమ మహేందర్, సాయిని శేఖర్, గంజి వీరయ్య, గాదె జాని, నరసింహ, గాదె యాదయ్య, ఉప్పల సత్యనారాయణ, వడ్లకొండ సత్తయ్య, వడ్లకొండ నరసింహ, ఐలయ్య, దొంత యాదగిరి, సత్యనారాయణ, నరసింహ, అనంత చారి, రాములు తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

*బీబీనగర్ జనవరి 18, ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ యన్. శోభారాణి శనివారం మండల పరిషత్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.202223,202324 సంవత్సరాల వార్షిక తనిఖీని చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పై. శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యవేక్షకులు కే.రమేష్ రెడ్డి మండల సూపరెడెంట్ హరీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

*భువనగిరి రూరల్ జనవరి 18 ప్రభాతవార్త:*



తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. చంద్ర శేఖర్ గౌడ్, మాటూరి శ్రీనివాస్,నాయిని విద్యాసాగర్, మాటూరి ఆంజనేయ ులు,ఎనబోయిన కనకయ్య,సిరికొండ సైదులు, బర్ల యాదిరె డ్డి,మార్క్,దాసరి నాగమల్లయ్య, మెడబోయిన దశరథ,ఉదరి శ్రీశైలం,కె సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జెపి మండల అధ్యక్షునిగా వినోద్ కుమార్ నాయక్

*ప్రభాతవార్త బొమ్మలరామారం జనవరి 18:*



బిజెపి నూతన మండల పార్టీ అధ్యక్షునిగా మండలంలోని కంచల్ తండ గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కుమార్ నాయక్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి పదవి నుండి మొదలుకొని రాష్ట్రపతి వరకు హార్దిక, కుల, మత, భేదాలు లేకుండా దేశం కోసం ధర్మం కోసం ప్రజల కోసం నిస్వార్థంతో పనిచేసే సాధారణ వ్యక్తులను సైతం భారతీయ జనతా పార్టీ గుర్తించి వారికి తగిన పదవులు కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు, మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలి




*భువనగిరి రూరల్ జనవరి 18 ప్రభాతవార్త :*

అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్ లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదూనూరి మల్లేశం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింహ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పాలనలో పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టి అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయారని ఆవేదన వెలిబుచ్చారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గ్రామసభ నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి ప్రభాతవార్త

*బొమ్మలరామారం జనవరి 18*



మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు షాదం కృష్ణ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బేతాళ బాల నరసింహ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు మండల కేంద్రం లో వున్నా స్వర్గీయ వీర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . పేదల కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు రాంపల్లి మహేష్ , జూపల్లి భరత్, కట్ట శ్రీకాంత్ బోనకురా మల్లేష్ టిడిపి నాయకులు ఉప్పల సత్తిరెడ్డి, జూపల్లి పాండు ,మేకల శంకర్ ,తుడి రాములు, బాసారం కిష్టయ్య ,గుండోజు మహేష్, తలారి బాలకృష్ణ గ్రామస్తులు జూపల్లి రాములు, లింగయ్య ,బండి రాజు, బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

*రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త*



తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ను, అలాగే డైరిను శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎం ఆర్ సి భవనంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సురేందర్ రెడ్డి హనుమంతరావు స్వామి శేఖర్ పురుషోత్తం రెడ్డి మురళీధర్ మాధవి భవాని తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల తరపున ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం) జనవరి 18 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన రాగీరు అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుమార్తె రాగీరు రేణుక సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న కుటుంబానికి మానవతా దృక్పథంతో పాఠశాల తరపున రూ.10వేల రూపాయలు,25 కేజీల బియ్యంను ఆర్థిక సహాయంగా అందజేసి ఆమెకు అండగా నిలిచారు. అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేసిన పాఠశాల యాజమాన్యానికి, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు రేణుక పేరుపేరునా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య ఉపాధ్యాయులు విష్ణు,యాసిన్, సుధాకర్,మహేశ్వరి,శైలజ,కృష్ణవేణి,లక్ష్మి ,ఉపేంద్ర,మ మత,అప్రజిత సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం

**పై పథకాల జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**ఈనెల 21 నుండి జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చు**

**రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా నిరంతర కార్యక్రమాలు**

**రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**




*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 18*

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశరాష్ట్రలు తెలిపారు.శనివారం హైదరాబాద్ నుండి రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ,జిల్లా పౌర సరపరాల అధికారి వెంకటేశ్వర్లు ,డిఆర్డిఒ శేఖర్ రెడ్డి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# విద్యుదాఘాతంలో ఇల్లు దగ్ధం

**లక్షల్లో ఆస్తి నష్టం**

**కట్టంగూర్,జనవరి 18, ప్రభతవార్త** విద్యుదాఘాతంతో ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్రంగా నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని అయిటిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి బాధిత కుటుంబం, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కేమోజు నరసింహాచారి కార్పెంటర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. శనివారం నరసింహాచారి పనిచేసేందుకు వెళ్లగా భార్య మనీషా సాయంత్రం కట్టంగూర్ లో జరిగే శనివారపు సంతకు ఇంటికి తాళం వేసి వెళ్ళింది. సాయంత్రం 6:30 గంటల సమయంలో ఇంటి నుండి పెద్ద ఎత్తున మంటలు రావడంతో ఇరుగు,పొరుగువారు చూసి వీరికి సమాచారం అందించడంతో పాటు నకరేకల్ లోని ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న నకిరేకల్ ఫైర్ ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. ఈ సంఘటనకు షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. ఈ షార్ట్ సర్క్యూట్ తో దాదాపు ఇంటిలోని సామాగ్రి అంతా కాలి బూడిద అయిపోయింది. ఇంట్లో ఉన్న





ఐదున్నర తులాల బంగారు హారం తో పాటు, బ్యాంకు నుంచి తీసుకున్న పొదుపు డబ్బులు రూపాయలు రెండు లక్షలు నగదు కాలి బూడిదయ్యాయి.ది, ఇంట్లో ఉన్న 5 క్వింటాళ్ల బియ్యంతో పాటు టీవీ, బీరువా, ఫ్రిడ్జ్, పట్టాదారు పాస్ పుస్తకం వంటివి అన్ని మంటల్లో బూడిద అయ్యాయి. కాగా వీరి చిన్నారులు ఆరుబయట ఆడుకుంటున్నారు. ఈ ప్రమాదంలో సిలిండర్ పేలిక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఫైర్ ఇంజన్ సిబ్బంది హుటాహుటిన చేరుకొని మంటలను తక్షణమే ఆర్పివేయడంతో భారీ నష్టం జరగకుండా కాపాడారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వాన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**..ఎంపీడీవో టి.శాంత కుమారి**




**మునుగోడు జనవరి 18 ప్రభాతవార్త** న్యూస్‌జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం మునుగోడు మండలం వ్యాప్తంగా గ్రామసభలను నిర్వహిస్తు న్నామని అందుకు మండల అధికారులను నాలుగు టీం గా ఏర్పాటు చేశామని ఎంపీడీవో టి. శాంతకుమారి శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాల్లో భాగంగా మునుగోడు మండలంలోని 27 గ్రామ పంచాయతీలో జనవరి 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామాల్లో నిర్ధారించిన ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో, ఇందిరమ్మ కమిటీ సమక్షంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామసభ నిర్వహిస్తున్నమని అందుకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . అనంతరం గ్రామ సభలు పూర్తిచేసి లబ్ధిదారుల ఎంపిక నివేదికలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా వారు తెలియజేశారు.

# సర్వేలు పారదర్శకంగా నిర్వహించాలి

**-డిఎస్ఓ**

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో భాగంగా గ్రామాలలో అర్హులైన వారికి రేషన్ కార్డు మంజూరు చేయడానికి నిర్వహిస్తున్న సర్వేలు పారదర్శకంగ ఆనిర్వహించి ప్రతి ఒక్క అర్హులను నమోదు చేయాలని సూచించారు జిల్లా పౌర సరఫరాల అధికారి, నల్గొండ (డీఎస్ఓ) వెంకటేశ్వర్లు .శనివారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డు కొరకు చేపట్టిన సర్వే నీ ఆలయ పరిశీలించారు.సిబ్బందికి తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ వెంకటేశ్వర్ రావ్ తహసిల్దార్, కే ఉమేష్ ఎంపీడీవో, దీపక్ నాయబ్ తహసిల్దార్ (సివిల్ సప్లైస్) తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*చండూరు ప్రభాతవార్త*



చండూరు పట్టణంలో గల కస్తాల ఎక్స్ రోడ్ వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర 29 వ వర్ధంతి వేడుకలను శనివారం చండూరు మండల, పట్టణ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మోగుదాల పార్వతమ్మ , పాల్గొని నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కమిటీ మెంబర్ ఎండి షరీఫ్ , మండల నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్, చండూరు పట్టణ నాయకులు గంట అంజయ్య, సీనియర్ నాయకులు బోడ బిక్ష మయ్య, సాపిడి నరసింహ, సింగిరి కొండ అనిల్ , నందగిరి కృష్ణయ్య ,సాయం కనకయ్య, జేమ్స ,కా రింగు గిరి తదితరులు పాల్గొన్నారు

# సగర సంగం క్యాలెండర్ ఆవిష్కరణ

*చండూరు రూరల్ ప్రభాత వార్త*



చండూరు మండల కేంద్రంలో, చామలపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా సగర సంఘం ఆయా గ్రామాల సగర సంఘాల, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ ,.రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్ళేట్ల చిన్న మారయ్య ,.జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ , కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ , చామలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య ,. చండూర్ పట్టణ అధ్యక్షులు గంట వెంకటేష్ ,. సీనియర్ నాయకులు కల్లేట్ల పెద్ద మారయ్య ,. కొలుగూరి రమేష్ , గొల్లూరి వెంకటేష్ , నేర్లకంటి ఆంజనేయులు ,..కల్లేట్ల బిక్షమయ్య ,.రాసాల ఆంజనేయులు ,..నేర్లకంటి యాలాద్రి , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత ను కలిసిన ఉద్యమకారుడు గన్న శ్యామ్



**కోదాడ, జనవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్రం లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లకోసం కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన జాగృతి అధ్యక్షు రాలు కవిత ను తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు గన్నా శ్యామ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ఎమ్మెల్సీ కవితతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన యువ నాయకత్వంతో ప్రభుత్వంతో కొట్లాడుతం అని, భవిష్యత్ లో బిఆర్ ఎస్ పార్టీ కమిటీలలో, ఎన్నికలలో ఉద్యమ నాయకత్వం కు మొదటి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గన్నా శ్యామ్ మాట్లాడుతూ కవిత ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలతో బి ఆర్ ఎస్ పార్టీ అధికారం వచ్చేంత వరకు సైనికుల్లా పని చేస్తాం అని తెలిపారు.

# కుమ్మర్ల సమస్యలను పరిష్కరించాలి

కాలమానిని అందజేత

**నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను నకిరెకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం శనివారం నకిరెకల్లులోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆ సంఘం క్యాలెండర్ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి ఆధ్వర్యంలో అందించి కుమ్మరి సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నటువంటి పలు కుమ్మర్ల సమస్యలను పరిష్కరించాలని వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం , జిల్లా కోశాధికారి చిట్టిమళ్ళ దశరథ, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎలిజాల వెంకన్న , జిల్లా సలహాదారులు నిమ్మనగోటి లింగయ్య, నార్కట్పల్లి మండల శాఖ అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న ,



మండల శాఖ కోశాధికారి మిడిదొడ్డి రాజు, నార్కట్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రాధారపు యాదగిరి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బండారు సత్యనారాయణ, నార్కట్‌పల్లి మండల నాయ కులు రాధారపు గోపాల్, రాధారపు దేవయ్య, రాధారపు సైదులు, రాధారపు కృష్ణయ్య, తాడూరి చంద్రం, చిట్యాల నాయకులు, బొడ్డుపల్లి వినోద్, మాసంపల్లి సురేందర్, ప్రేమ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.




# తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

*చిట్యాల రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :*

తెలుగు ప్రజల కీర్తిని దశదిశలా చాటిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు సేవలు చిరకాలం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయని ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు చలనచిత్ర అగ్ర నటుడు, దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన సృష్టించిన చరిత్రలు లెక్కించలేనివి.. వర్ణించలేనివన్నారు. ఆయన తెలుగు జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయ కులు దోటి భిక్షం, వేముల భిక్షం, కొత్త లింగస్వామి, తాడికొండ సత్తయ్య, ఉయ్యాల రాజు, సాగర్ల గంగరాజు, ఉయ్యాల లింగస్వామి, సుంకరి నర సింహ, మైల భిక్షం, గుండెబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన యాతాకుల అంజయ్య

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 18*



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి నకిరేకల్ మేయిన్ సెంటర్ యందు తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో 29వ, వర్ధంతి కార్యక్రమంచేయనైనది, ఈకార్యక్రమంలో విగిళి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి (మాజి)యాతాకుల అంజయ్య, వారు మాట్లాడుతు తెలుగు ప్రజల ఉన్నంతవరకు వారి వర్ధంతులు జయంతులు జరుపుకుంటారు ఆయన యుగపురుషుడు వారు బ్రహ్మ ముహూర్తంలో పెట్టిన ఈ తెలుగుదేశం పార్టీ హైద్రాబాద్ నడిబొడ్డున పెట్టిన ఈ పార్ధీ తెలంగాణలో కూడా మల్లివిస్తరిస్తాదనివారన్నారు ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్ మండల పార్టీ మాజి అద్యక్షులు మంగలి పెల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంతటి రాములు గౌడ్ పట్టణ పార్టీ మాజి అద్యక్షులు పసుపు లేటి క్రుష్ణా రెడ్డి ప్రధానకార్యదర్శి మాజి లతీఫ్ సీనియర్ వెంకటేశ్వర్లు నాయకులు తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు

# అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయాలి

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*

మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో వెలుబడిన రేషన్ కార్డు జాబితాలో చాలామంది అర్హుల పేరు రాలేదని, వారందరికీ రేషన్ కార్డులు అందించాలని అధికారులను కోరారు గ్రామ నాయకులు దార యాదయ్య. శుక్రవారం కొంత మంది గ్రామస్తులు చేసిన ఆరోపణల మేరకు రేషన్ కార్డు జాబితాలో ఉన్న పేర్లకు సంబంధించి గ్రామస్తులు గాని గ్రామ కమిటీలకు గానీ ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తుది జాబితా వెలువడే వరకు అర్హుల వివరాలు ఎవరికి తెలియదని అన్నారు. అధికారులు సత్వరమే స్పందించి తమ గ్రామంలో ఉన్న అర్హులపై శ్రద్ధ చూపించి నిజమైన అర్హులందరికీ రేషన్ కార్డులందించాలని కోరారు.

# ఎన్టీరామారావు సేవలు మరువలేనివి

*చిట్యాల రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :*

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సేవలు మరువలేనివని టీడీపీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, ప్రధానకార్యదర్శి సీమ లింగయ్య అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు, గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, చేనేత వస్త్రాలు, భూమి శిస్తు రద్దు, బీసీలకు రిజర్వేషన్‌లు, మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, చట్టసభల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ పేదల సంక్షేమానికి చేసిన సేవలు



ఎప్పటికీ మరువలేనిదని, ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, గ్రామపెద్దలు బుస్సు నర్సింహా, కుంభం రాములు, దోర్నాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సామాన్యుల్లో రాజకీయ చైతన్యం తీసుకు రావడంతో పాటు పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని విద్యాకమిటీ మాజీ చైర్మన్ బత్తుల నర్సింహా గౌడ్, మాజీ సింగిల్విండో డైరెక్టర్ భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రామారావు ఎంతో కృషి చేశారని అన్నారు.

# పి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి ముందస్తు అరెస్ట్



**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త** ఉమ్మడి నల్లగొండ జిల్లా సరిహద్దులకు దూరంగా జాన్ పహాడ్ వద్ద ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణ పబ్లిక్ హియరింగ్ సందర్భంగా చిట్యాల లో ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామిని ముందస్తు అరెస్ట్ చేశారు. నూనె వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామిక దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేయడం, అణిచివేతల ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూపాంతరం చెందుతోందనీ విమర్శించారు.

# ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, తెలుగు ప్రజల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు స్థానిక నాయకులు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య , సీనియర్ నాయకులు చెన్నారం సత్తయ్య, చింత లక్ష్మణ్, మండల మాజి ప్రధాన కార్యదర్శి చింతరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి మల్లేశం యాదవ్ , శివ ,రామలింగం, లింగాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**కోదాడ, జనవరి 18, ప్రభాతవార్త:** పేదల బడుగు బలహీన వర్గాల పక్షపాతి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని పలువురు కాకతీయ సేవాసమితి సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ పేదల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు స్వీట్లు, పులిహోర అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, వైద్యులు డాక్టర్ జాస్తి. సుబ్బారావు, వేమూరి సురేష్, గంట. సత్యనారాయణ, పోటు. రంగారావు, మందారపు అనంత రాములు, బత్తినేని హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చిరుమర్తి లింగయ్య గృహనిర్బంధం

**నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త**



నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను శనివారం గృహనిర్భంధం చేశారు. మిర్యాల గూడలో నిర్మిస్తున్న కేసీఆర్ కలల ప్రాజెక్టు దామరచర్ల , యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఆయన వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులు ఆయనను గృహ నిర్భంధం చేశారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి జనవరి 18 ప్రభాతవార్త:** మహిళల స్వయం శక్తితో ఆర్థికంగా బలోపేతం కావడానికి మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారత శిక్షణ పొందిన చింతపల్లి మండల కేంద్రానికి చెందిన అక్బరి బేగం కు శనివారం ఎమ్మెల్యే బాలు నాయక్ మెమోరండను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావడానికి తమ ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హోటల్ మేనేజ్మెంట్ కుట్టు మిషన్, అల్లికలు వంటి రంగాలలో శిక్షణ ఇప్పియడమే కాక ఆర్థిక సహకారం కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు జాంగిర్, రియాజ్ పాషా, సలీం, ముషావర్, చెట్లపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..




## ముమ్మరంగా రైతు భరోసా సర్వే

*కట్టంగూర్, జనవరి 18, ప్రభాతవార్త*



రైతు భరోసా పథకానికి సంబంధించి వ్యవసాయ, వ్యవసాయేతర భూమి సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే మండల వ్యాప్తంగా ముమ్మరంగా జరుగుతుంది. మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ ఆధ్వర్యం లో మూడు టీములుగా ఏర్పడి మండల వ్యాప్తంగా సర్వేను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని కట్టంగూర్, దుగిన వెల్లి, రామచంద్రాపురం, కురుమర్తి తదితర గ్రామాల్లో సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగుర్ లో 30.09 ఎకరాలు, దుగినవెల్లిలో 5.07 ఎకరాలు, రామచంద్రాపురంలో 11.16 ఎకరాలు, కురుమర్తి లో 53.32 ఎకరాల భూమి వ్యవసాయేతర భూము లుగా అధికారులు నిర్ధారించారు. ఈ సర్వేలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఏఈఓలు కె.పరశు రాములు, మురళి, నవీన్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, రెవెన్యూసిబ్బంది మల్లికార్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

మండలంలో అక్కంపల్లి ,దుగ్యాల గ్రామాలలోని సర్వే ప్రక్రియ పరిశీలన దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి,18 జనవరి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి సర్వే బృందాలను ఆదేశించారు. శనివారం నాడు మండలం లోని అక్కంపల్లి, దుగ్యాల గ్రామాలలో నూతన రేషన్ కార్డుల జారి నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను సందర్శించి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర అన్ని విషయాలను పరిగణంలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని, జాబితాను గ్రామసభలో ఆమోదం తీసుకుని పంపించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో అనర్హులు రేషన్ కార్డులకు ఎంపిక కావద్దని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించి ఆమోదం తీసుకొని పంపించాలని అధికారులకు సూచించారు. వారి వెంట మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎల్ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



## దేవరకొండలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

**దేవరకొండ, జనవరి 18, ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో శనివారం స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలుగువారి మనసుల్లో అన్న ఎన్టీఆర్ చిరంజీవిగా నిలిచి ఉంటారన్నారు. 29 ఏళ్ళ గడిచిన ఎన్టీఆర్ స్మృతులు నేటికీ తెలుగు ప్రజల కళ్ల ఎదుట మెదులుతున్నాయన్నారు. సంక్షేమ కార్య క్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడని, ఎన్టీఆర్ ను తెలుగుజాతి ఎన్నటికీ మరువదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, చిలుకూరి బ్రహ్మచారి, సీతారాములు, నాయ కులు వస్కుల రాజేష్, దొడ్డి శ్రీను, కందె సత్యం, జరుపుల జగన్, నీల సుమన్, బోడ ధనయ్య, రాజశేఖర్, లాలు నాయక్ తదితరులు ఉన్నారు,



## రైతు భరోసాపై సర్వే

*డిండి, జనవరి 18, ప్రభాతవార్త*



ఈనెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు ఎకరాకు రెండు పంటలకు రూపాయలు 12000 రైతు భరోసా అందిస్తున్నందుకు ఆయా గ్రామాల్లో ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ అంబటి ఆంజనేయులు తెలిపారు. శనివారం ఎర్రారం గ్రామంలో ఫీల్డ్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెహానా, వ్యవసాయ విస్తరణ అధికారి సాయితేజ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి సాగునీటిని అందిస్తాం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, జనవరి 18, ప్రభాతవార్త** కట్టంగూరు మండలంలోని ఐటిపాముల లిఫ్ట్ ద్వారా ప్రతి ఎకరానికి సాగు నీటి అందించడమే లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఈమేరకు శనివారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను అధికారులు, స్థానిక రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల సహకారంతో అయిటిపాముల లిఫ్ట్ మంజూరు అయ్యిందని, ఈ ప్రాజెక్టును తొమ్మిది నుంచి పది నెలల్లో నెలల్లో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 8 వేల ఎకరాలను సాగునీరు అందిస్తామన్నారు. ఈ ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ దశాబ్దాల కళ ఈ ప్రాజెక్టు అని, గతంలో నిమ్మతోటలను రక్షించుకునేందుకు రైతులు ట్రాక్టర్ లతో నీళ్లు తెచ్చుకొని కాపాడుకున్నారని, ఇకపై అలాంటి కష్టం రాకుండా ఉండేందుకే అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇట్టి ప్రాజెక్టు పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కేవలం 2 ఎకరాల ల్యాండ్ ఇష్యూ మాత్రమే మిగిలిందని, అది రెండు మూడు రోజుల్లో అటు సమస్యలు పరిష్కరించి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరలోనే తెలంగాణ నీటి పారుదల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదగా పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే వీరేశం ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఇరిగేషన్ అధికారులతో పాటు మాజీ జెడ్పీటీసీ సుంకర బోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వల్లపు వెంకటనారాయణ రెడ్డి, పార్టీ నాయకులు బెజవాడ సైదులు, బూరుగు శీను, దారా బిక్షం, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, ముత్యాల లింగం, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

*దేవరకొండ, జనవరి 18, ప్రభాతవార్త:*




వార్త పత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం పట్టణంలో క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు ఉన్నారు,

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చిన్న జీయర్ స్వామి

*భువనగిరి రూరల్ జనవరి 18 (ప్రభాతవార్త*

:వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 9వ రోజు స్వామివారి ఉత్తర ద్వారం దర్శన కార్యక్రమంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆలయంలో జరిగే తిరువీధి ఉత్సవాలలో పాల్గొని స్వామివారికి సహస్ర దీప అలంకరణ సేవ చేశారు. ప్రత్యేక పూజలో భాగంగా జల నారాయణ స్వామికి ప్రత్యేక నక్షత్ర హారతిని చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అనేక మంగళ శాసనాలతో పాటు ప్రవచనాలను



అందజేశారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం మై హోమ్ రామేశ్వరరావు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ కు చెందిన ఈషా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నాట్యాచారులు సంతోష్ గుప్త, శిరీష ఆధ్వర్యంలో నాట్య బృందం స్వామి వారి ఆలయంలో నాట్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ పాల్గొని నాట్య ప్రదర్శన చేసిన వారిని అభినందించారు.

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

*అడ్డగూడూరు, జనవరి18 (ప్రభాతవార్త:*

రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ కొరకు నిర్వహిస్తున్న సర్వేలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంతోపాటు జానకీపురం గ్రామంలో సర్వే పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే ప్రక్రియ జాప్యం లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడి వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను నమోదు చేయాలని సూచించారు.



వ్యవసాయానికి యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. వారి వెంట మండల ప్రత్యేక అధికారి కృష్ణ, తాహశీల్దార్ శేషగిరిరావు,ఎంపిడివో శంకరయ్య, ఏవో పాండురంగ చారి, ఏఈవో దయాకర్, ఎంపీవో ప్రేమలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ నాగేష్, ఏఈవో దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలి

*గరిడేపల్లి జనవరి 18 (ప్రభాతవార్త :*



నిరుపేదలకు మొదటి విడతలోనే ఇట్టి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. ఈ విషయంపై శనివారం సిపిఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ స్రవంతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కనీసం ఇంటి స్థలం కూడా లేని నిరుపేదలను గుర్తించి వారికి మొదటి విడతలోనే ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును ఇవ్వాలని ఆయన కోరారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు లేదని అనడం చాలా బాధాకరమని తెలిపారు. నిరుపేదలను మొదటగా గుర్తించాల్సిన ప్రభుత్వం నిరుపేదలను గాలికి వదిలివేయడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రీ సర్వే చేసి నిరుపేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారందరికీ ఇంటి స్థలంతో పాటు ఇల్లును కూడా వెంటనే కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎల్గ అంజన్ రెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ఈశ్వర చారి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగా సైదులు, కందుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

## 80 కోట్ల తో అభివృద్ధి పనులకు శ్రీకారం

*హుజూర్ నగర్ (గరిడేపల్లి) , జనవరి 18, ప్రభాతవార్త:*

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయ పిఆర్ వో వెంకటరెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాదు నుంచి హెలికాప్టర్ ద్వారా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ చేరుకుంటారు. జాన్ పహాడ్ దర్గాలో ఈ నెల లో జరగనున్న ఉర్సు ఏర్పాట్లు పర్యవేక్షించి దర్గా అభివృద్ధి కై చేపట్టిన పనులపై రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ తో రివ్యూ చేయనున్నారు. అనంతరం జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం తో పాటు నియోజకవర్గం లోని ఎత్తిపోతల పథకాల పనుల ను ఇరిగేషన్ అధికారులతో సమీక్ష చేయనున్నారు . అనంతరం చెరువు తండాలోని పలు కార్యక్రమాల్లో హాజరవుతారని తెలిపారు. అక్కడ నుంచి హుజూర్ నగర్ చేరుకుని పట్టణంలోని రామస్వామిగుట్ట వద్ద గల హౌసింగ్ కాలనీ అభివృద్ధి పనులను పరిశీలించి సంబధిత అధికారులతో సమీక్షా



సమావేశంలో పాల్గొంటారని తెలిపారు . అనంతరం హౌసింగ్ కాలనీ పక్కన నూతనం గా రూ14 కోట్లతో నిర్మించనున్న పారిశ్రామిక శిక్షణా సంస్థ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం హుజూర్ నగర్ మండలం లోని లింగగిరి నుంచి గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు వరకు 26 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు లింగగిరిలో శంకుస్థాపన , అమరవరం నుంచి పాలకవీడు మండలం అలింగాపురం వరకు 23 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు అమరవరం లో శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మట్టంపల్లి మండలంలోని చౌటపల్లి కి చేరుకుని చౌటపల్లి నుంచి మేళ్లచెరువు వరకు 10 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డుపనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మేళ్లచెరువు మండలంలోని కందిబండ గ్రామంలో కోదాడ మేళ్లచెరువు రోడ్డు లో 6.90 కోట్ల తో చేపట్టిన రెండు బ్రిడ్జిల పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు . ఇక అక్కడనుంచి రోడ్డు మార్గంలో హుజూర్ నగర్ కి చేరుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి హెలికాప్టర్ ద్వారా తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని వెల్లడించారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల జనవరి 18 నేరేడుచర్ల*

మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో ఈనెల 19 ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఏ ఈ పందిరి శ్రీనివాస్ శనివారం సాయంత్రం తెలిపారు.33/11 కేవీ సబ్ స్టేషన్ దిర్శించర్ల లో గల 11కెవి నేరేడుచర్ల టౌన్ 2 ఫీడర్ క్రింద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు పనులు చేపడుతున్నందున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం రోడ్డు, పాత నేరేడుచర్ల, కమలానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.వి నియోగదారులు సహకరించాలని కోరారు

# శ్మశాన వాటిక స్థలం కొరకు స్థల పరిశీలన

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 18 :*



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కుటుంబాలు తమకు శ్మశాన వాటిక ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కొన్ని రోజులు క్రితం ఎస్సీ కాలనీకి చెందిన వారు వినతి అందించారని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు.. మండల కేంద్రానికి చెందిన ఓ రైతు తన భూమిని ఎస్సీ కాలనీ శ్మశాన వాటికకు ఇస్తానని తెలుపడంతో అట్టి విషయమై శనివారం స్థల పరిశీలన చేయుటకు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థల పరిశీలన చేసిన నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు..కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ సురేందర్ రెడ్డి , వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలచంద్రుడు, సిపిఐ నాయకులు వీరబాబు, కాంగ్రెస్ యూత్ మండల నాయకులు సురేందర్, రాజు, యేసు,ప్రభాకర్, రామారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు..

# గరిడేపల్లి లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*గరిడేపల్లి, జనవరి 18, ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల టిడిపి ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి లోని కల్మలచెరువు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అందరికీ ఆదర్శమూర్తి అని తెలిపారు. . స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని భవిష్యత్తు రాజకీయాల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, కస్తాల కనకరత్నం, పాత కోటి లింగారెడ్డి, మాచర్ల రవి, నందిపాటి రవీందర్, ఎస్.కె రహీం, తిరపయ్య, పాండు నాయక్, లక్ష్మీ, సుబ్బయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ అమలు చేయాలి

*హుజూర్ నగర్ రూరల్, జనవరి18,*

ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ లు కోతలు లేకుండా అమలు చేయాలని సిపిఐఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని శ్రీనివాసపురం లో నిర్వహించిన గ్రామశాఖ సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఏడాది లో 20 రోజులు పని దినాలు ఉంటేనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హుడిగా గుర్తింపు అనే నిబంధన సరైనది కాదన్నారు. భూమి లేకుండా పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస పోయి ప్రైవేట్ కార్ఖానాల్లో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న వారందరికీ భరోసా పథకాన్ని కోతలు లేకుండా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం భూమిలేని పేదవారికి12 వేల రూపాయలు ఇస్తామని నమ్మించి ఉపాధి హామీ పనికి లింకు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు . ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని పేదలందరికీ ఈ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, గ్రామశాఖ కార్యదర్శి మాదూరి నరసింహాచారి, తంగెళ్ల గోపరాజు ,శాఖమూరి శేషగిరిరావు ,కట్ల కృష్ణారావు ,పారుపల్లి శ్రీనివాస్ ,పచ్చిపాల లక్ష్మయ్య, బిందు వెంకటేశ్వర్లు , స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెన్నాసిమెంట్(అదాని)లో ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**-గ్రామాలాభివృద్దే లక్ష్యంగా పెంపు ప్రతిపాదనకు అంగీకారం**

**-సిఎస్ఆర్ నిధులతో గ్రామాలాభివృద్ధి చేపట్టాలి..సమస్యలు పరిష్కరించకుంటే గేట్లకు తాళం వేస్తాం**

**-పాత పరిస్థితులు పునరావృత్తం కావొద్దు: ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, జనవరి 18 (ప్రభాతవార్త)*



పర్యావరణ నియంత్రణ బోర్డు అధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ నియోజవర్గం దామరచర్ల మండలంలో గల గణేష్‌పహాడ్ గ్రామశివారులో ఉన్న అదాని సిమెంట్ కర్మాగారపు అదనపు గనుల తవ్వకాలు, ఇతర వినతులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణప్రశాంతంగా ముగిసినట్లు నల్లగొండ అదనపు కలెక్టర్(రెవిన్యూ) జె.శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెన్నా సిమెంట్ ప్రస్తుతం 354.236 హెక్టార్లలో సున్నపు రాయిని సేకరిస్తుండగా అదనంగా ఉత్పత్తులు పెంచుకోవడానికి 1.864 ఎంటి ఏపి నుండి 2.263 ఎంపిపి వరకు పెంచుకోవాలన్న ప్రతిపాదనతో పాటుమరో 33 అనుమతులు కోరినట్లు తెలిపారు. అదే విధంగా ప్రజాభిప్రాయ సేకరణలో స్వచ్ఛంద సంస్థలతో పాటు గ్రామస్తుల నుండి40 విన్నపాలు వచ్చినట్లు అయన తెలిపారు. అన్ని రకాల వెనతులను కేంద్ర జాతీయ పర్యావరణ మంత్రిత్వశాఖకు పంపనున్నట్లు తెలిపారు.అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మాట్లాడుతూ సిమెంట్ కర్మాగారం పరిధిలోని గ్రామాలాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తులపెంపునకు సహకరిస్తున్నమే తప్ప ఎదిరించలేక కాదన్నారు. పెన్నా సిమెంట్ నిర్వహణ బాధ్యత అదాని గ్రూప్ తీసుకోవడం గ్రామాలాభివృద్ధికిదోహదపడుతుందన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా స్థానిక సమస్యలు పరిష్కరించాలని, అదే విధంగా కంపెనీ ద్వారా కలుగుతున్న ఇబ్బందులనుదృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. గతంలో సిమెంట్ కంపెనీలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, అలాంటి పరిస్థితులు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. మండలంలోని రెండు సిమెంట్ కర్మాగారాలు, యాదాద్రిపవర్‌ప్లాంట్ ద్వారా వచ్చే నిధులతో గణేష్‌పాడ్, శూన్యంపాడ్ గ్రామాల అభివృద్ధితో పాటు సమీకృత పాఠశాల నిర్మించాలన్నారు. హామీల అమలులో విఫలమైతే కర్మాగారం గేట్లకు తాళాలు వేయడం తప్పదని హెచ్చరించారు. స్థానికులకు శాశ్వతమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగ కల్పనఉండాలని, అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సిమెంట్ ఇవ్వాలన్నారు. పెన్నాసిమెంట్ కర్మాగారంతో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూబావ జయానికి లోనయ్యారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల నాయకులు కర్మాగారం అదనపు ఉత్పత్తుల కోసం సహకరిస్తున్నట్లు ప్రకటించారు.కంపెనీ జనరల్ మేనేజర్ సుబ్బు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన స్థానికులకు ఉద్యోగ అవకాశాలతోపాటు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లాపోలీస్ అధికారి శరత్‌చంద్రపవార్ అధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌నారాయణ్అమిత్, పర్యావరణబోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు

## గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోండి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



కొత్త రేషన్ కార్డు కొరకు అర్హత కలిగి ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఈనెల 21 నుండి 24 వరకు ఆయా గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. శనివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి కాల్ కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేసినట్లు ఆమె తెలిపారు. సామాజిక ఆర్థిక, విద్యా, ఉద్యోగ కులగణ న సర్వే ప్రకారం రూపొందించిన ప్రస్తుత ముసాయిదా రేషన్ కార్డు జాబితాలో పేర్లు ఉన్నవారి లో తేదీ 10102014, తేదీ 28 11 2024 మెమో ప్రకారం రేషన్ కార్డుల జారీలో విధివిధానాలు వర్తిస్తాయన్నారు. దాని ప్రకారంగానే గ్రామ సభల్లో అర్హులైన వారికి మాత్రమే కొత్త రేషన్ కార్డులు జారీ పౌరసరఫరాల శాఖ చేస్తారన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## ఉన్నప్పటికీ..... అక్రమంగా నిర్బంధించారు

*మిర్యాలగూడ,జనవరి 18 (ప్రభాతవార్త)*

హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ...పెన్నా సిమెంట్ యాజమాన్యం కు తలొగ్గి పోలీసులు తనను అక్రమంగా నిర్భంధించారని సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దామరచర్ల మండలం గణేష్ పాడు వద్ద నెలకొల్పిన పెన్నా సిమెంట్స్ యాజమాన్యం చేస్తున్న అక్రమాలపై శూన్యం పాడు గ్రామానికి చెందిన స్థానికుడి నైన తాను ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్నానని, కోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పెన్నా సిమెంట్స్ ను కొనుగోలు చేసిన ఆదానీ గ్రూప్ గనుల విస్తరణ కోసం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ లో తన వాదనలు, అభిప్రాయాలూ వినాలని, వాటిపై తనకు పూర్తి వివరాలు అందచేయాలని, వాటిని రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, శనివారం నాటి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా యాజమాన్యం ప్రోద్బలంతో సూర్యాపేట జిల్లా పోలీసులు తెల్లవారుజామునే తనను అదుపులోకి తీసుకున్నారని, అక్రమంగా నిర్బంధించారని, ప్రజాభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత తనను వదిలివేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజాస్వామ్యంలో కోర్టు ఉత్తర్వులను అమలు చేయాల్సిన వారే, వాటిని బేఖాతరు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. తనకు జరిగిన అన్యాయంపై తిరిగి తాను హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపాడు.

## ప్రజా పాలన లో అభయ హస్తం

*:మాడుగులపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*



.నియోజకవర్గం లోని, మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాలైన,చిరుమర్తి, పాములపాడు, కల్వల పాలెం, బొమ్మకల్, భీమనపల్లి, గుర్రప్ప గూడెం, గండ్రవాని గూడెం,తోపు చర్ల,కుక్కడం మొదలగు గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి, గ్రామాలలోని ప్రజలకు, రైతులకు, మహిళలకు, అన్నివర్గాల ప్రజలకు, ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి, అమలు చేసిన పథకాలు, అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వంటి పథకాలపై, ఎమ్మెల్యే గా తాను, తన సొంత ఖర్చులతో చేసే కార్యక్రమాలపై ప్రజలలో ఉన్న అపోహలను, వివరిస్తూ.. ఇంకా కాంగ్రెస్ చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలను రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ను ఆదరించాలని, గ్రూప్ రాజకీయాలను వదలి ఐక్యతతో ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్, నాయకులు, యతం కళింగ రెడ్డి, వాళ్ళోజు ప్రసాద్, అందెం యాదయ్య, ఉపయ్య, చింత కాయల సతీష్ యాదవ్, కేసాని ప్రభాకర్ రావు, చిట్యాల యల్లయ్య, తిరుగుడు సోమయ్య, మీనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామ చంద్రా రెడ్డి, చింత కుంట్ల శ్రీనివాస్ రెడ్డి,కొండేటి జలంధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో జరిగే సి పి ఎం పార్టీ నాలుగో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

*.వేములపల్లి,జనవరి 18 (ప్రభాత వార్త)*



:వేములపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఈనెల 25వ తారీఖు నాడు సంగారెడ్డి లో జరిగే నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.

## మిర్యాలగూడ వార్త

## రైతు భరోసా లబ్దిదారుల ఎంపిక సమగ్రంగా సర్వే నిర్వహించాలి

*మిర్యాలగూడ, జనవరి 18 (ప్రభాతవార్త)*



రైతు భరోసా లబ్దిదారుల ఎంపికలో సమగ్రంగా సర్వే నిర్వహించాలని మిర్యాలగూడ మండల ప్రత్యేకాధికారి, ఎడిఎ దేవ్‌సింగ్ అన్నారు.సర్వేలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం, యాద్గార్‌పల్లి, గోగువారిగూడెం, కాల్వపల్లి గ్రామాల్లో శనివారం సాగుభూమి వివరాలు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు యోగ్యం కానీ భూముల వివరాల నమోదులోఅవకతవకలు లేకుండా చూడాలని కోరారు. రెవిన్యూ, వ్యవసాయశాఖ అధికారులతో ఐదు బృందాలుగా ఏర్పాటు చేసుకొని రైతు భరోసాసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఎండిఓ శేషగిరిశర్మ, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, ఎంపిఓ మాతంగి రమేష్, ఎఈఓలు రమేష్‌నాయక్, షఫీ, రమ్య, అఫ్రీన్, గోపి, ఆర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు నూకల రవీందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, జగదీష్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కి నివాళులర్పించిన కమ్మ సంఘం

*మిర్యాలగూడ, జనవరి 18 (ప్రభాతవార్త)*

టిడిపి వ్యవస్థాపకుడు మాజీ సిఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడకమ్మ సంఘం అధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిఎంగా పేదలకు చేసిన సేవలుకొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు సాంబశివరావు, పచ్చ శ్రీనివాస్, కర్నాటి రమేష్,కునాల గోపాలకృష్ణ, పోట్ల వెంకటేశ్వర్‌రావు, తుమ్మల ఫణికుమార్, తిరుమల సురేష్, కటకురి శ్రీను, పరిమి రామావతరం, అన్నపర్తి గంగాధర్,చిన్నం రమేష్‌బాబు, మాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

*మిర్యాలగూడ, జనవరి 18 (ప్రభాతవార్త)*

దామరచర్ల మండలం గణేష్‌పహాడ్ పరిధిలో అంబుజా సిమెంట్ కర్మాగార విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బిఆర్ఎస్ నాయకులనుఅరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధనవత్ ప్రకాష్‌నాయక్ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ అదాని-రేవంత్ బాయ్‌బాయ్ అనేందుకు అరెస్టులు నిదర్శనమన్నారు. మండల పరిధిలో ఉన్న అన్ని కర్మాగారాల్లో స్థానిక యువతకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు సచిన్‌నాయక్, బిఆర్ఎస్ యూత్‌నాయకులు వినోద్‌నాయక్, సిఐటియూ మండల కార్యదర్శి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## తెలుగు రాష్ట్రాల పోటీతో శ్రీశైలం ఖాళీ

*నేరేడుచర్ల జనవరి 18 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నీటిని తెలుగు రాష్ట్రాలు పోటీపడి ఖాళీ చేస్తున్నారని రానున్న రోజులో ఇది ప్రమాదకరమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసు అన్నారు, ఆయన శనివారం నేరేడుచర్ల లో జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం డీజిల్ ధరను జీఎస్ టి పరిధిలోకి తీసుకొచ్చినట్లు అయితే రైతాంగానికి పెట్టుబడి తగ్గి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు, ట్రాక్టర్ స్పేర్ పార్ట్స్ పై రాయితీ ఇవ్వాలని కోరారు, రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గత 52 రోజులుగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చేయాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా జగ్జీత్ సింగ్ కు ఏదైనా జరిగితే కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని అన్నారు, కార్పొరేట్ శక్తులు కట్టే పన్నులకు మినహాయింపు ఇస్తూరైతన్న కు మాత్రం గిట్టుబాటు ధర కావాలంటే మొండి చేయి చెబుతున్నారని ఆరోపించారు,ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లాలో కందులు కొనే నాధుడే లేకుండా పోయాడని, జిల్లాలో విస్తారంగా పండించిన పత్తికి గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు, తెలంగాణలో అధికారంలో ఉన్న పాలకులు రైతు భరోసాను అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని, రైతు రుణమాఫీ ఇంకా అనేక మంది రైతులు రుణమాఫీ అందక ఇబ్బంది పడుతున్నారని వారి వివరాలు సేకరించి అందరికీ రుణమాఫీ వచ్చేలా చేయాలని, త్వరలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేద మధ్యతరగతి రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐవైఫ్ నాయకులు పరికె భరత కొమ్మరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి

*నేరేడుచర్ల జనవరి 18 ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతిని నేరేడుచర్ల లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పొనుగోటి జంగారావు, ఇంజమూరి వెంకటయ్య, పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, పుల్లయ్య, కిషోర్, కోయి సుబ్బారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, నరసింహారావు,చిరుమామిళ్ల రాజేశ్వరరావు, పర్వతనేని నాగేశ్వరరావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## గరిడేపల్లి లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*గరిడేపల్లి, జనవరి 18, ప్రభాతవార్త*



:మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల టిడిపి ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లి లోని కల్మలచెరువు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అందరికీ ఆదర్శమూర్తి అని తెలిపారు. ఉన్నత వర్గాలు ప్రజా ప్రతినిధులుగా రాజ్యమేలుతున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారిని ప్రజాప్రతినిధులుగా చేసి శాసనసభ పార్లమెంటు సభల్లో అధ్యక్ష అని పిలిపించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. పటేల్ పట్వారి వ్యవస్థని రద్దుచేసి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అనే పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మండల వ్యవస్థను ఏర్పాటు చేయడం, వాటికి అవసరమైన పక్కా భవనాలను నిర్మించడం వృద్ధులకు, వితంతువులకు పింఛన్ పథకాన్ని ప్రవేశ పెట్టడం లాంటి ప్రజా రంజకమైన పాలన అందించారని ఆయన గుర్తు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని భవిష్యత్తు రాజకీయాల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, కస్తాల కనకరత్నం, పాత కోటి లింగారెడ్డి, మాచర్ల రవి, నందిపాటి రవీందర్, ఎస్.కె రహీం, తిరపయ్య, పాండు నాయక్, లక్ష్మి, సుబ్బయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి డిస్ట్రిక్ట్ పి ఆర్ ఓ గా అరుణ కుమారి

*నేరేడుచర్ల జనవరి 18 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా నేరేడుచర్ల కు చెందిన గరిణె అరుణకుమారి నియమి తులయ్యారు, అరుణకుమారి గతంలో 2014 15 సంవత్సరంలో నేరేడుచర్ల వనితా క్లబ్ చార్టర్ కార్యదర్శిగా, 2016 సంవత్సరంలో వనితా క్లబ్ అధ్యక్షురాలిగా, 2017 సంవత్సరంలో జోన్ చైర్మన్ గా , 2018 సంవత్సరంలో రీజియన్ చైర్మన్ గా,2020 నుండి 2024 వరకు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా పనిచేశారు, ఉత్తమ వనితకుల అధ్యక్షురాలుగా, ఉత్తమ రీజియన్ చైర్మన్ గా ఎంపికై అవార్డులను అందుకున్నారు, ఆమె వాసవి వనిత క్లబ్ లకు చేసిన సేవలను గుర్తించి జిల్లా పిఆర్ఓగా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి నియమించారు, ఆమె నియామకం పట్ల స్థానిక వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## భారీ పోలీసు బందోబస్తు నడుమ ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

### స్థానికులకే పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

*పాలక వీడు, జనవరి 18 ( ప్రభాతవార్త):-*



ఎన్నా సిమెంట్ పరిశ్రమ (చాణక్య సిమెంట్) తమ సున్నపురాయి గని యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని 1.5 మిలియన్ టన్నుల నుంచి 1.8 మిలియన్ టన్నులకు పెంచుటకు, మొత్తం తవ్వకం 1.864 ఎం టి పి ఏ నుంచి 2.263 ఎం టి పి ఏ కు పెంచుటకు పర్యావరణ అనుమతుల కోసం పాలకవీడు మండలంలోని శూన్యపహాడ్ శివారులోని పరిశ్రమ ఆవరణలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అధ్యక్షత న శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పర్యావరణ వేత్తలు, సామాజిక కార్యకర్తలు, పరిశ్రమ సమీప గ్రామాల ప్రజలు తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. పరిశ్రమ గేటు ముందు నుంచి సమావేశ ప్రాంతం వరకు ఎటు చూసినా పోలీసులే ఉన్నారని, భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లు పలువురు ఆరోపించారు. .. ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో 22 మంది వ్యక్తులు మాట్లాడారని, లిఖితపూర్వక ,విజ్ఞప్తుల రూపంలో 360 దరఖాస్తుల రూపంలో తమ అభిప్రాయాలు వెల్లడించారని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. మొత్తం నివేదికను పర్యావరణ అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపనున్నట్లు ఆయన వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తాం. ప్లాంట్ మేనేజర్ సుబ్బు లక్ష్మణ్ ఇన్. ఎ సవీ ఎప గ్రామాల్లో ని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు వారి నైపుణ్య అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, గని విస్తరణకు డీజీఎంఎస్ ప్రకారం కంట్రోల్ బ్లాస్టింగ్ చేస్తున్నామని, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు పూర్తిగా చెట్లు పెంచుతామన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇకపై నిరంతరం గ్రామాల అభివృద్ధికి తోడ్పడునందిస్తామన్నారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ సంగీత, సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ,డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ చరమందరాజు, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కమలాకర్ , పాలక వీడు ఎస్ఐ లక్ష్మీ నర్సయ్య, సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సాంప్రదాయాల పండుగలు జిల్లా ఇంచార్జ్ గా వీరవెల్లి శ్రీలత

*నేరేడుచర్ల జనవరి 18 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ జిల్లా సంస్కృతి సాంప్రదాయాల ఇన్ చార్జి గా నేరేడుచర్లకు చెందిన వీరవెల్లి శ్రీలత నియమితులయ్యారు, 2023 సంవత్సరంలో వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు స్వీకరించి ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు చేతుల మీదుగా బెస్ట్ వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్నారు .2024 క్లబ్ జోన్ చైర్మన్ బాధ్యతలు నిర్వహించి బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డు తీసుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా మోటివేషనల్ స్పీకర్ గా అనేక విద్యాసంస్థల్లో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ మోటివేషన్ తరగతులను నిర్వహిస్తున్నారు, బాల సురక్ష వాలంటీర్ గా ఆడపిల్లలకు ఏ విధంగా రక్షణ కల్పనపై అవగాహన కల్పిస్తున్నారు,నేరేడుచర్ల పట్టణంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ఇటు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ లో, వాసవి వనిత క్లబ్ లకు చేస్తున్న సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఈ సంవత్సరం వాసవి క్లబ్ లో సాంప్రదాయాలు పండుగలు డిస్టిక్ ఇన్చార్జిగా నియమించారు. జిల్లా ఇన్ చార్జి గా నియామకం పట్ల స్థానిక వాసవి క్లబ్ వనితా క్లబ్ , ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రముఖులు హర్ష వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

వెండితెర మహానటుడు తెలుగుజాతి గర్వించదగిన యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని స్థానిక జిల్లా బాల భవన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్ప మాలలు అర్పించి ఆయన ఘన కీర్తిని స్మరించుకున్నారు. పలువురు మాట్లాడుతూ తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘన కీర్తి ఎన్టీఆర్ ది అని సినీ వెండితెర వేల్పుగా ఎన్నో విభిన్న పాత్రలు ధరించి దేశ ప్రజల అభిమానాన్ని చూరగొని ఆరాధ్య దైవంగా అందరి హృదయాలలో నిలిచిన మహనీయుడని ప్రస్తుతించారు. అంతేకాకుండా బడుగు బలహీనవర్గాలకు సహాయం చేయాలని ఆకాంక్షించి ఆదర్శ రాజకీయ నాయకుడిగా కీర్తి గడించడం మనందరికీ గర్వకారణమన్నారు ఎన్టీఆర్ కు భారతరత్న తో గౌరవించడం సముచితమని కోరారు. ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్, బాల భవన్ సిబ్బంది డి ఎల్లయ్య, ఉమారాణి, సత్యనారాయణ సింగ్, అనిల్ కుమార్ సాయి చరణ్, వీరు నాయుడు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*తుర్కపల్లి, జనవరి 18 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదును ఇవ్వాలని అన్నారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేయడంతో రైతులకు స్వేచ్ఛ, స్వతంత్రం కల్పించి విముక్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు



గుండ భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, లక్ష్మణ్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆకుల రాములు, జల కొండయ్య, పాల్గొన్నారు

## గుర్తుతెలియని శవం లభ్యం

*భువనగిరి రూరల్ జనవరి 18 ప్రభాతవార్త :*

భువనగిరి మండల పరిధిలోని రాయగిరి రైల్వే స్టేషన్ ప్లై ఓవర్ బ్రిడ్జ్ కింద గుర్తుతెలియని శవం లభ్యమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది రూరల్ పోలీసులు తెలిపిన కథన ప్రకారం దాదాపు 45 నుండి 50 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని మృతదేహం కనిపించిందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సగటు స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. రూరల్ సిఐ చంద్రబాబు, ఎస్ హెచ్ ఓ సంతోష్ కుమార్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉందని బాధితుడు దాదాపు ఐదు రోజుల క్రితం మరణించి ఉండ వచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తప్పిపోయిన వ్యక్తుల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులను సంప్రదించాలని కోరారు.



## విద్యుత్ పనుల కోసం వినియోగించే టాక్టర్ ఢీకొని యువకుడు మృతి

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 18*

మండల కేంద్రంలో వారం రోజుల క్రితం విద్యుత్ పనుల కోసం ఉపయోగించే టాక్టర్ ఢీకొని మల్ల నవీన్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చుట్టు పక్కల ఉన్న ప్రజలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని హుటా హుటిన హైదరాబాద్ కామినేని హాస్పిటల్ తరలించారు వైద్యులు మెరుగైన వైద్యం అందజేసినప్పటికీ అతని బ్రెయిన్ డెడ్ అయి కోమాలోకి వెళ్లినట్లు తెలిపారు శుక్రవారం మృతి చెందడంతో శనివారం కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరుతూ



మోటకొండూర్ సబ్ స్టేషన్ ముందు రోడ్డుపై శవంతో బైటాయించి ధర్నా చేశారు. పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్ కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించడంతో ధర్నా విరమించి దహన సంస్కారాలు నిర్వహించారు. కాగా మృతుని అవయవములు దానంచేసినట్లు తెలిపారు

## గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

*హుజూర్ నగర్ రూరల్, జనవరి18, ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారును గ్రామ సభల ద్వారా ఎంపిక చేయనున్నట్లు ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల21నుండి24 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారులను గుర్తించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధిహామీ పథకంలో కనీసం20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల ఎంపిక, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదించ నున్నట్లు తెలిపారు. ఈ నెల 21న అమరవరం , వేపల సింగారం ,22 న లింగగిరి , బూరుగడ్డ, అంజలిపురం ,23 న గోపాలపురం , శ్రీనివాసాపురం , సీతారాంపురం , కరక్కాయలగూడెం, 24 న మర్రిగూడెం , లక్కవరం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ సభల్లో రెవిన్యూ , పంచాయితీరాజ్ , అగ్రికల్చరల్, సివిల్ సప్లయ్ , గృహనిర్మాణ శాఖల అదికారులు పాల్గొననున్నట్లు ఆ ప్రకటనలో ఎంపీడీవో పేర్కొన్నారు

## వ్యవసాయ యోగ్యం కానీ 700ల ఎకరాల భూమి గుర్తింపు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన సర్వేను యాదగిరిగుట్ట రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. సర్వే బృందంతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సుమారు 700ల ఎకరాల వ్యవసాయ యోగ్యం కానీ రాళ్ళగుట్టలతో నిండిన భూమిని గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మండలంలోని రైతు భరోసా, రేషన్కార్డుల విరిఫికేషన్ బృందం సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ .. మండలం మొత్తం 48,500 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉందని, అందులో 25,500ల ఎకరాల భూములకు రైతు భరోసా అందుతుందని వెల్లడించారు. ఈ 25,500ల ఎకరాలలో నుంచి వ్యవసాయ యోగ్యం కానీ 700ల ఎకరాలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన

*హుజూర్ నగర్ రూరల్, జనవరి18, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ మండలం బురుగడ్డ గ్రామం లోని పెద్ద చెరువు వాగుపై వంతెన, రోడ్ల నిర్మాణానికి ఇరిగేషన్ అధికారులు శనివారం పరిశీలించారు . ఇటీవల కురిసిన భారీ వర్షాలతో బ్రిడ్జి పూర్తి గా ద్వంసం అయింది. దీంతో అటువైపు ఉన్న పొలాలకు వెళ్ళటానికి రైతులకు , మంగాపురం ,రాయినిగూడెం గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అవరోదంగా మారింది. స్థానిక నాయకులు ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కరించాలని ఎన్ యస్ పి అధికారులకు ఆదేశించారు. దీంతో అదికారులు ఇరిగేషన్ సిఈ రమేశ్ బాబు, ఎస్ సి ధర్మ తేజ , ఈఈ రామకిషోర్ ,ఏఈ ఈ లు కలిసి పరిశీలించారు . వంతెన రహదారులు ఏర్పాటుకు అంచనాలకు తయారుచేసి నివేదికను ఉన్నతాదికారులకు అందజేస్తామని తెలిపారు . వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముక్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకుడు ఈడుపుగంటి సుబ్బారావు ,మాజీ ఎంపిపి గుడెపు శ్రీనివాసు లు స్థానిక నాయకులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు .

## ఉన్నత పాఠశాలలో యువకుల శ్రమధానం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

తాము చదువుకున్న పాఠశాలను అందంగా ఉంచాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, ఆ గ్రామ యువకులు శనివారం పరిసరాలను, మట్టి కుప్పలను చదును చేసి శుభ్రం చేశారు. తాము చదువుకున్న పాఠశాలలో స్వచ్ఛందంగా శ్రమదానం చేయడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు గ్రామ యువకులను అభినందించారు. మున్ముందు మీయొక్క సహకారము ఇలాగే ఉండాలని, గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి మీలాంటి యువకులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో యువకులతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రజల్లో కనుమరుగైన పార్టీలు జేపీసీ పేరుతో మోసం

*రాజాపేట, జనవరి 18, ప్రభాతవాం*

రైతులను, ప్రజలను మోసం చేసేందుకు జేఏసీ పేరుతో కొన్ని పార్టీలు మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని సిగ్గుచేటని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఘాటుగా విమర్శించారు. శనివారం రాజపేట అతిధి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. మూడు నెలల క్రితం రాజపేట మండలానికి కుడివైపు సాగునీరు బీర్ల ఐలయ్య అందించగా, ఎడమవైపు మరో 11 గ్రామాలకు సాంకేతిక కారణాలవల్ల జాప్యం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చిన నాయకులు హామీలను విస్మరించారని, అదే పార్టీలకు చెందిన వారు జేఏసీగా ఏర్పడి రిలే దీక్షలు చేపట్టడం రైతులను తప్పుదోవ పట్టించడమేనన్నారు. ఇటీవల జాల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజల నిర్దేశించి మాట్లాడుతూ మార్చిలోగా రాజపేట మండలానికి సాగునీరు అందిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ప్రజల్లో రైతుల్లో ప్రాబల్యం కోల్పోయిన పార్టీలు జేఏసీ పేరుతో కొత్త వేషం కడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరు కార్యక్రమాన్ని పక్కకు పెట్టినప్పటికీ, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అవసరమైతే సొంత నిధులతో మార్చిలోగా రాజపేట మండలానికి సాగునీరు అందిస్తారని, రైతులు అపోహలకు మోసపోవద్దన్నారు. ప్రజల్లో బలహీనమైన పార్టీలు సాగు నీరు పేరుతో రంగు మార్చి జేఏసీగా ఏర్పడి ప్రజలను రైతులను తప్పుతో పట్టిస్తున్నారని మహేందర్ గౌడ్ ఆరోపించారు. కేవలం బీర్ల ఐలయ్య ద్వారానే ఆలేరు నియోజకవర్గానికి రాజపేట మండలానికి సాగునీరు సాధ్యమని మహేందర్ గౌడ్ వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీర్ల ఐలయ్యకు సాగునీరు అందించిన విషయంలో ప్రజల్లో, రైతుల్లో మరింత క్రెడిట్ దక్కుతుందనే భయంతో కొన్ని పార్టీలు రిలే దీక్షలు చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

*తుర్కపల్లి, జనవరి 18 ప్రబాతవార్త*



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మితంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఏవో ఉమాశ్రీ ,డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, ఏ ఈ ఓ, లు అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ నిధులు మంజూరు చేయడం హర్షనీయం

*తుర్కపల్లి ,జనవరి 18 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయనికి 10 లక్షల రూపాయల సిసి రోడ్డు మంజూరి చేయడం హర్షణీయమని యూత్ కాంగ్రెస్ నాయకుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణానికి 10 లక్షల రూపాయల సిసి రోడ్డు కోసం నిధులను మంజూరు చేయడం పట్ల ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారూ బీర్ల ఐలయ్య సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, గుడి పూజారి శివ మూగే మల్లయ్యయాదవ, సంఘం అధ్యక్షుడు కసిరబోయిన చంద్రయ్య యాదవ్, శ్రీను, మల్లేష్ ,రవి, రాజు,శీను, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)



రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ సుధాకర్ పి.వి.సి.ఫ్యాక్టరీలో పని చేస్తున్న సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తతో పాటు , పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అన్నారు. వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో సుధాకర్ పివిసి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మీ లామహదేవ్ ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య, వెంకటేష్ ,సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

మోతె జనవరి 18, ప్రభాతవార్త



..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి కోడే వాసుదేవ రావు అన్నారు శనివారం మండల కేంద్రము తో పాటు తుమ్మల పల్లి, విభాలపురం, రాంపురం గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు తమ సేవలను అందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి బయ్య నారాయణ,మహేష్ ,రాములు, సైదులు , రవి , మెస్సయ్యా, అఖిల్,వెంకట నరసయ్య, వెంకన్న, సందీప్,గణేష్ , హనుమంతు, నాగేష్, కిషన్ , తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే మాదిగల ఏబిసిడిల వర్గీకరణ సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త



జనవరి 26న తుంగతుర్తిలో జరిగే మాదిగల ఏబిసిడి వర్గీకరణ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రేమ కార్యాలయంలో విలేకరుల సమావేశా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభ మాలలకు వ్యతిరేకం కాదని మాలలు మాదిగలు కలిసి అన్నదమ్ముల వలె ఎవరికి దక్కవలసిన రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా వర్గీకరణ చేసుకుందామని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే బాధ్యత రాష్ట్రాలకి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. ఏబిసిడి వర్గీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడానికి సబ్ కమిటీని వేశారని చెప్పారు. మాదిగలో ఉన్న ఉప కులాలకు అన్యాయం జరుగుతున్నందున ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మాదిగలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,పి. ఏ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, కందుకూరి లక్ష్మయ్య, దానయ్య, సుధాకర్, వంశీ, కడియం పరమేష్, గుడిపాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తి చేసి నిరు అందించాలని రైతుల నిరసన

నాగారం జనవరి 18ప్రభాతవార్త



న్నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం ఆయకట్టు శివారులో అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ పిల్ల కాలువలను పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతుల వరకు ఎస్ఆర్ఎస్పీ సాగునీటిని అందించాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని లక్ష్మాపురం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసంపూర్తిగా వదిలిన కాలువలోకి దిగి నిరసన తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నరసయ్య మాట్లాడుతూ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు స్పందించి కాలువను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.అసంపూర్తిగా ఉన్న కాలువల వలన సాగు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పాలక పక్షం స్పందించి రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగంటి నరసయ్య మల్లయ్య ఉప్పలయ్య నరేష్ సత్తయ్య సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా నిహారిక మాదిగ ఎన్నిక

నాగారం జనవరి 18ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా చిప్పలపల్లి నిహారిక మాదిగను, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు చైతు ను బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గ వేల గొంతులు లక్ష డప్పులు కళామండలి అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం నాగారం మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పలపల్లి రాములు మాదిగ సోమ నరసయ్య మాదిగ పి మల్లయ్యమాదిగ ఎం సోమయ్య మాదిగ సిహెచ్ అంజయ్య మాదిగ సిహెచ్ సోమయ్య మాదిగ జి సైదులు మాదిగ సిహెచ్ లక్ష్మయ్య మాదిగ వెంపటి రమేష్ మాదిగ ఎమ్.పరశురాములు మాదిగ వంగూరు మహేందర్ మాదిగ ఆకారపు కృష్ణ మాదిగ సముద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి.జనవరి 19. ప్రభాతవార్త



రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు.శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.కొన్ని గ్రామాలలో కొన్ని ఇళ్లను వదిలేసి కొద్దిమందిని మాత్రమే లబ్ధిదారులను పరిశీలించడం జరుగుతుందని అలా కాకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారున్ని ఇళ్లకు వెళ్లి అధికారులు పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి పేదవారికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు.జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్. పోచపల్లి శ్రీనివాస్. ఎస్కే రఫిక్. బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు




## గోదాదేవి కల్యాణం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లోవేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, సీతారామచంద్ర మాస కళ్యాణ, మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, స్వామివారికి పట్టు వస్త్రాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్ఛరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోస్తకంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, రామానుజా చార్యులు, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బోనగిరి వెంకటేశ్వర్లు, శిలా శంకర్, దంతాల సందీప్, అంతటి వెంకటేష్, వీరవెల్లి రామ్మూర్తి, ఒరుగంటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నూతనకల్.. జనవరి 18 ప్రభాతవార్త.



.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే మెరుగైన విధానాలతో 2024 అక్టోబర్ 18న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గీత వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ప్రభుత్వం అందిస్తున్న సేఫ్టీకిట్టులను త్వరితగతిన అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ గౌడ సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య గౌడ్,కారంగుల వీరభద్రం, నాయకులు మొగుళ్ళ రవి, మొగుళ్ళ శ్రీరాములు,బండపల్లి జలంధర్ ,చందు,శ్రీను,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యం కానీ భూముల పరిశీలన

నూతనకల్.. జనవరి 18 ప్రభాతవార్త.



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు రైతు భరోసా విచారణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదనెమిల, మాచినప ల్లి, ఎర్ర పహాడ్,కొత్త తండా గ్రావ ాలల ోని వ్యవసాయ యో గ్యం కానీ భూముల వివరాలను శనివారం సేకరించినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.తదుపరి వివరాలను ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీలలో జరిగే గ్రామసభలలో అట్టి జాబితాలను ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వారు తెలిపారు.ఈ విచారణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళి బాబు,సర్వేయర్,ఏఈఓ లు, ప్రత్యేక విచారణ టీము సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పారిశుద్య సిబ్బందికి సమకూర్చిన నూతన వస్త్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమక్షంలో తన జన్మదిన వేడుకలను జరుపుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గజమాలలు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో గజమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పట్టణంలోని అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలోని అనాధలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, అంతటి విజయలక్ష్మి బాలరాజు, పోలోజు వనజ అనిల్, చారస్ల మంజుల



శ్రీనివాస్‌రెడ్డి, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి శిరీష పరమేష్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రాష్ట్ర ఛైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి, ఉజ్జని మంజుల, వెన్‌రెడ్డి సంధ్య రాజు, కెవిబి.కృష్ణారావు, బొబ్బిళ్ల సంధ్యారాణి, పోలోజు శ్రీలతతో పాటు మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు, రాజన్న అభిమానులు తదితరులులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని అధ్యయన ఉత్సవాలు

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*



స్థానిక మై హోం శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మేళ్లచెరువులో వేంచేసి యున్న శ్రీగోదా భూనీ ల సమేత శ్రీవెం కటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, శ్రీవేణు గోపాల స్వామి ఆలయంలో శనివారం అధ్యయన ఉత్సవాలు, సహస్ర నామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కా ర్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవ ాచార్యుల ు, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, వె ాహన కృ ష్ణమాచారు ్యలు, జోష్యుల శ్రీరామచ ంద్రమూర్తి, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార ్య, బొర్రా రాజగోపా లం, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యువత దేహ దారుడ్యంపై దృష్టి సారించాలి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త*

యువత విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటుకుని దేహ దారుడ్యంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలో ప్రీమియర్ లీగ్2025(సీజన్-4) క్రికెట్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గొని క్రీడా విజేతలకు బహుమతులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా పోటీలతో స్నేహపూర్వక వాతావరణంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. విజేతలకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జక్కలి అయిలయ్య యాదవ్, ముద్దంగుల నర్సింహా, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వాంకుడోతు బుజ్జి, వీరమల్ల భానుమతి వెంకటేశం, కరంటోతు భిక్షపతి నాయక్, నోముల మాధవరెడ్డి, మన్నె నర్సిరెడ్డి, మునగాల రమణారెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, రాచకొండ రమేష్‌బాబు, కొన్‌రెడ్డి నర్సింహా, బానోతు కిషన్, ఉప్పల కృష్ణ, ముద్దంగుల శ్రీను, జక్కిడి చంద్రారెడ్డి, ఎస్‌కె.షబ్బీర్ అలీ, వెనుముల శంకర్‌రెడ్డి, గుత్తా




శేఖర్‌రెడ్డి, చుక్క స్వామి, జక్కలి విక్రమ్, నాతి లక్ష్మణ్, పానుగోతు బాలు నాయక్, కరంటోతు రమేష్, చిలువేరు అంజయ్య, ఎస్ఎన్‌పిఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఆర్గనైజర్ కొండ శ్రీకాంత్, వీడెం సాయికుమార్, మిర్యాల శ్రీహరి, పల్లె ఆనంద్, పెద్దగోని రాజు, కొండ నవీన్, రాసమల్ల సంపత్, సికిలమెంట్ల శివ, కొప్పు రామకృష్ణ, ఈసం బన్నీ తదితరులున్నారు.

## యుగ పురుషుడు ఎన్‌టిఆర్

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త*



తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని పలువురు టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం దివంగత ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలు రాష్ట్రంలో అమలు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని అన్నారు. సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఎన్‌టిఆర్ భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో ఎప్పుడు కొలువై ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ అలీ, మంజునాధ శ్రీనివాస్, బెల్లంకొండ రామజోగి, ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, కొమర్రాజు అంజి, నేలపట్ల అంజయ్యగౌడ్, ఆవులపాటి శ్రీను, సత్యనారా యణచౌదరి ,దొంతగాని సోములు, అయిల వెంకన్నగౌడ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన

### - జాన్‌పహాడ్ దర్గా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### - పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆదివారం పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్బంగా ఆయన జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్బంగా ఏర్పాట్లను ఉదయ ం 9.30 నుండి 10.30 వరకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనితో కలిసి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార ్యక్రమాలను ప్రత్యేకంగా పరిశీలించనునా న్నరు. అనంతరం 10.30 గం.లకు జాన్‌పహాడ్ ఎత్తిపోతల పనులతోపాటు నియోజకవర్గంలోని అన్ని ఎత్తిపోతల పథకాలపై ఆయన నీటిపారుదలశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం 11.30గం.ల నుంచి 12.30 వరకు చెరువుతండాలో జరిగే కార ్యక్రమానికి హాజరవుతారు. అనంతరం హుజూర్‌నగర్ చేరుకొని 12,30 నుంచి 1.30 వరకు పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూం మోడల్ కాలనీ ఇండ్ల పనులను పరిశీలిస్తారు. అలాగే 1.30 నుంచి 2గం.లకు అక్కడే ఉన్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం 2గం.ల నుంచి 2.30 వరకు రూ.26 కోట్లతో నిర్మించనున్న లింగగిరి-కల్మల్‌చెరువు డబుల్‌రోడ్డుకు లింగగిరి గ్రామ ంలో శంకుస్థాపన, అలాగే అమరవరం గ్రామంలో రూ.23 కోట్లతో నిర్మించనున్న అమరవరం-అలింగాపురం డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అన ంతరం మఠంపల్లి మండలం చౌటపల్లికి చేరుకొని రూ.10 కోట్లతో చౌటపల్లి నుంచి మేళ్లచెరువుకు వెళ్లే డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేస్తారు. అనం తరం మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామం దగ్గర కందిబండ- కోదాడ ప్రధాన రహదారిపై రూ.6.90 కోట్లతో రెండు బ్రిడ్జి పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్‌కు చేరుకొని జూనియర్ కళాశాలలో హెలికాప్టర్ ద్వారా హైద్రాబాద్‌కు పయనమవుతారు.

## ఎన్టీ ఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన టీడిపి నాయకులు

### జడ రాములు యాదవ్

*:మాడుగులపల్లి,జనవరి 18 ప్రభాతవార్త*



:పిఏసీఎస్ ఛైర్మన్ జడ రాములు యాదవ్ ఉమ్మడి వేములపల్లి మండల, పి ఏ సి ఎస్ ఛైర్మన్ జడ రాములు యాదవ్ ఆధ్వ ర్యంలో, ఘనంగా ఎన్ టీ ఆర్ చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళుల రి ్పంచిన తెలుగు దేశం పార్టీ నాయ కులు. పేదలు బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సంద ర్భంగా, మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని , భవిష్యత్తు రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ కన్స్రక్షన్ స్థల పరిశీలన

మద్దిరాల/ జనవరి 18: ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్వాసవతంగా నెలకొల్పడానికి బిల్డింగ్ కన్స్రక్షన్ అవసరమైన స్థలం కేటాయించబడిన భూమిని మద్దిరాల తాసిల్దార్ అమిన్ సింగ్ తో జిల్లా వైద్యశాల ఆరోగ్యశాఖ అధికారి కోటచలం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన మ్యాప్ వివరాలను తాసిల్దార్ తో చర్చించడం జరిగింది. అనంతరం



మద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ నిర్వహించారు డాక్టర్స్ పనితీరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ంలో చికిత్స పొందుతున్న పేషె ంట్లను ఆరోగ్య సిబ్బంది పనితీరు చికిత్స విధానం సంతృప్తిగా ఉన ్నదా అని తెలుసుకోవడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాక్ రిజిస్టర్స్ రోజువారి పేషెంట్ సంఖ్యను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెల ుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమూల్య, ఆరోగ్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టంను బహుకరించిన ఏనుగుతల చంద్రయ్య

..నూతనకల్.. జనవరి 18 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణకర్త, ఏఎస్ఐ ఏనుగుతల చంద్రయ్య తన కుమారుడైన సుభాష్ చంద్ర కోరిక మేరకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 50 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టమ్ ను బహుకరించారు. అమోఘమైన ఆ యోధాగ్రేసరుదుని దాతృత్వాన్ని మండల విద్యాధికారి రాములు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య లు శనివారం కొనియాడారు.



అనంతరం సౌండ్ సిస్టమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించినట్లయితే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం మా ఉపాధ్యాయులకు దక్కుతుందని అనా ్నరు. ఈ కార్యక్రమంలో పాఠశాల సోమశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ ్యాయు లు మాద ివి, భాగ్యలక్ష్మి, సామ సవేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక

### నేడుఉర్సు ఉత్సవాలను సమీక్షించ నున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 23,24,25 లలో ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఇక్కడ జరిగే ఉర్సు ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు గాను స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఆదివారం రోజున జాన పహాడ్ దర్గాను సందర్శించనున్నారు .400 ఏళ్ల నాటి జానపహాడ్ దర్గా ప్రాశస్త్యం కాపాడేందుకు గాను హుజుర్నగర్ నుండి వరుసగా మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయి, అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారు.. ఈ నిధులతో సందల్ ఖానా గంధం సత్రం దగ్గర డ్రైనేజీ, బాత్ రూమ్ లు, మసీదు దగ్గర షెడ్లు, దర్గా దగ్గర రెండు బోర్ మోటార్లు, దర్గా చుట్టూ, దర్గా ముందు సి.సి. రోడ్లు, సందల్ ఖానా (గంధపు సత్రం) దగ్గర సి.సి. ఫ్లోరింగ్, మసీదు దగ్గర సి.సి రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణపు పనులు, సందల్ ఖానా బావి దగ్గర నుండి డ్రైనేజీ నిర్మాణపు పనులను చేపట్టారు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన జానపహాడ్ దర్గా



అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందిస్తున్న చేయుతను గుర్తించిన జానపహాడ్ సైదులు భక్తులు 400 ఏళ్ల కిందట దర్గా ఉత్సవాలను ప్రారంభించిన శేషారెడ్డిని గుర్తుకుతెచ్చుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలి అంటే జానపహాడ్ ప్రాశస్త్యం గుర్తించి అక్కడ 400 ఏళ్ల కిందట దివంగత శేషారెడ్డి ఉర్సు ఉత్సావాలను ప్రారంభిస్తే... ఆ ఉర్సు ఉత్సవాల పరంపరను కొనసాగించడంతో పాటు దర్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఉర్సు ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు సమకూరుస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా అభివృద్ధిపై కెప్టెన్ మార్క్ వేసుకున్నారనే చెప్పుకోవలసి ఉంటుంది.

## కొనసాగుతున్న రైతు భరోసా సర్వే

మోతె.. జనవరి 18 ప్రభాతవార్త...



సంక్షేమ పథకాల సర్వే ను పకడ్బందీగా చేపట్టాలని తాసిల్దార్ సంఘమిత్ర అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కూడలి, ఉర్లుగొండ, తుమ్మగూడెం గ్రామాలలో చేపడుతున్న రైతు భరోసా సర్వేను ఆమె పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. గుట్టలు, వెంచర్లు వంటి వాటికి రైతు భరోసా వర్తించదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్, ఆర్ ఐ నిర్మల, సీనియర్ అసిస్టెంట్ సుజిత్, ఎ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోష వ్యాధి చికిత్స శిబిరం

ఆలేరు, జనవరి 18 ప్రభాతవార్త

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో నిర్వహించారు. 75 పశువులకు గర్భకోష వ్యాధికి చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ చైతన్య, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పెండెం శ్రీనివాస్, సూపర్వైజర్ భాను ,గోపాలమిత్రలు కృష్ణ, శ్రీకాంత్, సుధాకర్, కుమారస్వామి, మల్లేశం, మల్లేషయ్య రెడ్డి, నరేష్, మల్లయ్య పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష

తుంగతుర్తి.జనవరి 19. ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది ఈ పరీక్షకు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 182 మంది హాజరు కావలసి ఉండగా 140 మంది హాజరయ్యారు తెలుగు మీడియం విద్యార్థులు 24 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా కేవలం 13 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు ఈ పరీక్ష ప్రశాంతంగా జరగడానికి 144 సెక్షన్ విధించినట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో చలకుర్తి నవోదయ ప్రిన్సిపాల్ నాగభూషణం. పరీక్ష చీఫ్ సూపరిటెంట్ ప్రవీణ్ కుమార్. సి ఎల్ వో విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం కాలువల ద్వారా నర్సాపురం చెరువులో నింపాలని డిమాండ్

రాజాపేట, జనవరి 18 ప్రభాతవార్త



రాజాపేట మండలం నరసాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని చెరువులను కాళేశ్వరం 15వ, ప్యాకేజీ కాల్వ ద్వారా నీటిని నింపాలని నర్సాపురం రైతులు జేఏసీ డిమాండ్ చేశారు. శనివారం వారు గ్రామ పరిధిలోని తుమ్మలకుంట, సెలైకుంట, కర్నాలకుంట లను పరిశీలించారు. చుక్కనీరు కూడా లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయాయని రైతులు అన్నారు. మండలంలోని గొలుసు కట్టు చెరువులను కాళేశ్వరం కాల్వల ద్వారా నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయండి

భువనగిరి రూరల్ జనవరి 18 ప్రభాతవార్త :



ఈనెల 31,ఫిబ్రవరి1 తేదీలో పోచంపల్లిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాయనం, పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 లో ఏర్పడి నాటినుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈ మహాసభలకు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, జిల్లా నాయకులు ప్రశాంత్, మమత, సోనీ, చైతన్య కుమార్ రెడ్డి, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీ శాఖ బిజెపి అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి

తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షుడిగా మునిసిపాలిటీ పరిధిలోని మాలిప ురం గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ రెడ్డి నియ ిమితులయ్యారు ఈ మేరకు శనివారం నాడు జిల్లా అధ్యక్షులు ఎన్నికల ఇన్చార్జి బొబ్బ భాగ్యరెడ్డి నామోజు నాగ రావు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు బొబ్బ భాగ్యరెడ్డి కడియం రామ చంద్రయ్య కాప రవికుమార్లు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు తన మీద ఉంచిన నమ్మకానికి భారతీయ జనతా పార్టీని ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అన్నపర్తి జ్ఞాన సుందర్ కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

. తుంగతుర్తి.డిసెంబర్.19. ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో గత నాలుగు దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దళిత నేత అన్నపర్తి జ్ఞాన సుందర్ కు నామినేటెడ్ పదవి ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు. . ఆయన ప్రతిభను గుర్తించి రేవంత్ రెడ్డి గారు టీపీసీసీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేసింది. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన శక్తినంత ధారపోస్తూ ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు అన్నపర్తి జ్ఞాన సుందర్. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం వచ్చిన చివరి నిమిషంలో టికెట్ దక్కకపోయినా బాధపడలేదు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం జరిపిన అంతర్గత సర్వేలో సైతం ఆయన మొదటి స్థానాన్ని సంపాదించాడు. తాను ఎక్కడ ఉన్న నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వ్యక్తి. ముఖ్యంగా నియోజకవర్గంలో రోడ్డు రవాణా కరెంటు సౌకర్యం లేని మారుమూల తండాల్లో సైతం వెళ్లి అక్కడ పల్లెనిద్ర చేసివారి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా జాజిరెడ్డిగూడెం నుండి వంగమర్తి వరకు మా నాయకుంట నుండి గురజాల వరకు మూసీ నది మీద వంతెన నిర్మాణం చేయాలని ఎన్నో పోరాటాలు చేసి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నాయకుడు. ఒకపక్క న్యాయవాది వృత్తి చేపడుతూనే అనేక గ్రామాల్లో న్యాయ సేవా సదస్సులు నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తించి రేవంత్ సర్కార్ తగిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముక్తకంఠంతో కోరుతున్నారు

## బడి బయటి పిల్లల సర్వే నిర్వహణ

నూతనకల్.. జనవరి 18 ప్రభాతవార్త.



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లచే 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బడి బయటి పిల్లల సర్వేను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెదనెమిల కాంప్లెక్స్ లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోనీ వడ్డెర బజారులో ఇద్దరు పిల్లల పేర్లు బడిలో నమోదు కాలేదని గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సర్వేలో సిఆర్పిలు బొడ్డుపల్లి జానకి రాములు, తాడూరి వీరస్వామి, కనకం రవీందర్ లు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు నీరందేనా

## కొరవడిన అధికారుల పర్యవేక్షణ

## ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

మోతే, జనవరి 18, ప్రభాతవార్త.



.ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలను చివరి ఆయకట్టు రైతులకు అందించాలనే లక్ష్యంతో తవ్విన కాలువలు పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా తయారయ్యాయి. నీరు వస్తాయనే ఆశతో సాగుచేసిన రైతులకు చివరకు నిరాశే ఎదురవుతోందని వాపోతున్నారు. కాలువలు ఇలా ఉంటే అరకొర వచ్చే నీళ్లతో పంట పండేదెలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు బోర్ల కింద సాగు చేస్తుండగా మరి ొంతమంది చివరి దశలో పంటను వ దిలేసుకోవాల్సి వస్తోందని,నీరు విడుద ల చేసిన ప్రతిసారి మోతే మండలంలోని వివిధ గ్రామాల్లోని అనేక ప్రాంతాలకు సరిపడా నీరు అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం తవ్వడంతో వాటి పరిస్థితిని పట్టించుకోకపోవడంతో నీరు పారలేని విధంగా మరీ అధ్వానంగా తయారయ్యాయి. ముఖ్యంగా 71 డిస్ట్రిబ్యూటరీ మెయిన్ కెనాల్ కు అనుసంధానంగా36 ఎల్ 22 ఎల్ ద్వారా నిర్మించిన కాలువలు శిథిలావస్థకు చేరి రూపం కోల్పోయాయి. ఈ కాలువల ద్వారానే నీటిని విడుదల చేస్తుండటంతో నీరు వృథా అవుతోంది తప్ప రైతులకు అందడం లేదు. తూములకు ఎక్కడ షటర్లు ఉన్న దాఖలు లేవు. మరోవైపు రైతులు తమ ఇష్టం వచ్చినట్లు నీటిని మళ్లిస్తుండడంతో చివరి ఆయకట్టు వరకు నీరు చేరని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి సీజన్ కు అధికారులు ఎస్సారెస్పీ జలాలను వారాబంది పద్ధతిలో నీటిని విడుదల చేసినా నీరు అందడం లేదని వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ సైతం కొరవడిందని ఆరోపణలు వస్తున్నాయి. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప కాలువల మరమ్మతులకు తాత్కాలికంగా గానీ శాశ్వత పనులకు గాని ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి కాలువలలో పిచ్చి చెట్లు తొలగించి మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

# రేపు జరిగే ప్రజావాణి రద్దు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ప్రజా సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 20న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. అధికారులందరూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలుకు అధికారులు సర్వే కార్యక్రమాలలో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు

# సమర్థవంతంగా విధులునిర్వహించాలి

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త



ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్‌రావు అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏభవనంలో శనివారం జరిగిన డివిజన్‌స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రాథమికఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలవివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కోరారు. అనంతరం రూ.5లక్షల విలువ చేసే సామాగ్రిని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంహెచ్‌ఓ ఎస్.గీతావాణి, డాక్టర్లు ప్రోగ్రాం ఆఫీసర్లు వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్లు పద్మ, కృష్ణకుమారి, అరుంధతి, మోయిజ్, శంకర్, సంజయ్, ఆడావత్ నాగేశ్వర్‌రావు, సూపర్‌వైజర్లు మోతిలాల్, వాసుదేవ్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా పనులు చేసుకునేలా ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



జిల్లాలో పనిచేసే మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులకు గురి అయిన వారు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు మండల సమైక్య మహిళలకు ఎన్జీవోలకు మహిళా ఉద్యోగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదుల కమిటీ కి అందజేయాలని తెలిపారు వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజులలో ఐసి కమిటీ మెంబర్లు పరిష్కరించడం జరుగుతుందని సెక్రటరీ తెలిపారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఉండి (ప్రభుత ,ప్రైవేటు) అధికారి ద్వారా జరిగిన లైంగిక వేధింపులకు గురి అయిన ఎడల స్థానిక ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఫిర్యాదు చేసే మహిళల యొక్క ప్రతి విషయాన్ని గోపయ్యగా ఉంచబడతాయని ఆమె తెలిపారు సంఘటన జరిగిన వెంటనే ఫిర్యాదు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్మన్ శిరీష, సభ్యులు లత ,అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు ,జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్వినీ, క్రాంతి, సఖి సిబ్బంది ,ఎన్జీవోలు, డిఎల్ఎస్ఎ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయసేవా యూనిట్ సభ్యుల నియామకం

## - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త





సూర్యాపేట జిల్లా స్థాయిలో మైనర్ బాల, బాలికల, మానసిక వికలాంగుల హక్కుల పరిరక్షణ కొరకు వేరువేరుగా రెండు జిల్లా న్యాయ సేవా యూనిట్లను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు. జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అధ్యర్యంలో నడిచే ఈ రెండు యూనిట్లలో న్యాయవాదులుగా హుజూర్‌నగర్ నుండి కాల్వ శ్రీనివాసరావు,ఎం.ఎస్. రాఘవరావులను అలాగే పారా లీగల్ వాలంటీర్లుగా ఖాసింఖాన్,అమల,లక్ష్మయ్య,సాయమ్మలను నియమించారు. వీరి నియామకం పట్ల హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినం దనలు తెలిపారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త





తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం 29వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు చలపతిరావు, రామకృష్ణ,కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి పట్టణ అధ్యక్షులు వడ్డెబోయినశ్రీనివాస్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరొద్దీన్‌బాబా, మండల పార్టీకన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, నాయకులు ఏచూరి అనంతరాములు, వరలక్ష్మి, గోపాలకృష్ణ, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు అంజిబాబు, మచ్చ సైదులు, బొంగరాల మట్టయ్య,నూకపంగ కాశయ్య, నాగేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి కమ్మవారి సంఘం మిర్యాలగూడ ఉపాధ్యక్షులు తుమ్మల ఫణికుమార్, గుండపనేనిదుర్గాప్రసాద్‌ల అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ దేశంలో పార్టీలు దశమార్చుకొని ప్రవేశపెట్టి పథకాలు,ఆయన ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు

# నేడు మేళ్లచెరువు- కోదాడ రహదారిపై రూ.6 కోట్ల 90 లక్షలతో మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా రెండు పెద్ద బ్రిడ్జిల శంకుస్థాపన

మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువు నుంచి కోదాడ ప్రధాన రహదారిపై రూ.6 కోట్ల 90 లక్షల నిధులతో భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా 19వ తేది ఆదివారం రెండు పెద్ద బ్రిడ్జిల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, భూమి పూజల నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమాలు జరుగుతాయని శనివారం మంత్రి పిఆర్‌ఓ కిష్టపాటి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం జరిగే ఈ ముఖ్య కార్యక్రమాల్లో మండలంలోని అన్ని గ్రామాల నాయకులంతా తప్పనిసరిగా పాల్గొనాలని మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు,మాజీ వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి,మాజీ జడ్పీటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరె డ్డి పిలుపునిచ్చారు.

